# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

Twelfth day of the Sixth Session of the
**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Monday the 2nd August, 1971.

**The House met at Three of the Clock.**

**(Mr. Speaker in the Chair)**

## ORAL ANSWERS TO QUESTIONS.

### Opening of Construction Division

221—

*614 (1699) Q.—Sri A. Madhava Rao (Nellore):- Will the hon' Deputy Chief Minister be pleased to state:

(a) whether the Government propose to take up construction work departmentally by opening Construction Divisions for all original works at the first instance with a view to extend to maintenance. at a later date;

(b) whether the Government is aware that this will increase employment potential and also give opportunity for small contractors to do works;

(c) if answer to (a) is in affirmative, when the Government is going to start this; and

(d) if not, the reasons therefor?

The Deputy Chief Minister (Sri J.V. Narsinga Rao):-

(a); (b); (c); (d) :- Taking up works departmentally may increase employment potential to some extent; but it will not benefit small contractors since works will be executed by engaging labour direct. There is no proposal at present to take up all original works departmentally. If and when considered necessary, the works will be taken up deparmentally with reference to nature of work, response from the contractors etc. However, on experimental basis certain maintenance and special repair works to Buildings and Roads have been taken up.

శ్రీ ఎ. మాధవరావు:- అధ్యక్షా, మామూలుగా కంట్రాక్టర్స్ అందరూ ఒకటి అయి టెండర్స్ పెట్టకుండా ఎక్కువ టెండర్స్ వచ్చేదాకా వారు టైము తీసుకొని ఒక టెండర్ పెడుతున్నారు. మామూలుగా టెండర్ యే ఎక్కువ అవుతుంది. దానికి రి ఎక్సైజ్‌మెంట్ రిఎస్టిమేట్ అంతా చేసి ఫోర్ ఫోర్ హండ్రెడ్స్ కూడ అయిన కేసులు వున్నవి. ప్రభుత్వం డిపార్టుమెంటల్ గా చేయిస్తే ఇటువంటిది రాకుండా తప్పేదానికి వీలుంటుంది. ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ కు కూడ కొంత వీలుంటుంది. దీనికి ఎందుకు మీరు ప్రయత్నం చేయరు? దీనివల్ల వచ్చిన నష్టము ఏమిటి?

శ్రీ జె. వి. నరసింగరావు:- ఇదివరకు మెయిన్‌టెనెన్స్ వర్కు చేస్తే కొంత లాభదాయకంగా వుంది అన్నారు. కాని కొన్నిసార్లు క్వాలిటీ బాగాలేదని అన్నారు. అయినప్పటికీ ఈ సంవత్సరం ఒక నిర్ణయం తీసుకొన్నాము. కేపిటల్‌వర్క్స్ కూడ ప్రతి సర్కిల్‌లో 10 లక్షలు వర్త్ ఆఫ్ వర్క్ యీ సంవత్సరం ఎక్స్‌పర్‌మెంటల్‌గా చేసి అది సక్సెస్‌ఫుల్‌గా నడిచినట్లయితే ముందు ఇంకాపొడిగించే అవకాశం వున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):- ఇదివరకు మెయిన్‌టెనెన్స్‌వర్క్స్ తీసుకొన్నాము అన్నారు. దానివల్ల కూలీలకు కూలీ ఎక్కువ పడటానికి అవకాశం ఉన్నదా? మేము పంజాబ్ వెళ్లినపుడు అక్కడ చూశాము. అక్కడ సెంట్రల్ గవర్నమెంట్ వర్క్స్ అన్నీ డిపార్ట్‌మెంటల్‌గా చేయిస్తున్నారు. తద్వారా లేబర్‌కు కూలీ ఎక్కువ దొరుకుతున్నది. వర్క్స్ క్వాలిటీ కూడ బాగుంటున్నది. ఇది దృష్టిలో పెట్టుకొని యీ విధానాన్నే అమలు పరచటానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయకూడదు?

శ్రీ జె. వి. నరసింగరావు:- ఆ ప్రయత్నం 68-69 నుంచి చేస్తున్నాము. 67 లక్షల 96 వేల రూపాయల వర్క్స్ 68-69లో చేశాము. మొత్తము చేయటానికిఅంటే- ఆ వర్క్స్ క్వాలిటీ సరిగా ఉండటం లేదని చెబితే కంట్రాక్టర్స్ అయితే—వారి పైన ఫైన్ వేయవచ్చును. వారి డిపాజిట్ తీసుకోవచ్చును. డిపార్ట్‌మెంటల్‌గాచేస్తే చాలా కష్టమవుతుంది. కాబట్టి దానిని జాగ్రత్తగా ఆలోచించి ఒక్కొక్క అడుగు ముందుకు వేయాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఉద్యోగస్థులమీద ఇంకా ఎక్కువ యాక్షన్ తీసుకోవచ్చును కదా. అప్పుడు గట్టిగా క్వాలిటీ బాగుండటానికి వీలు వుంటుంది కదా. ఉద్యోగులు ప్రభుత్వంక్రింద ఉన్నవారు కదా.

(జవాబు లేదు)

డా. టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ-ఈస్ట్):- మంత్రిగారు సప్లిమెంటరీ క్వశ్చనుకు సమాధానం చెబుతూ అనుభవంలో క్వాలిటీ ఆఫ్ వర్క్ బాగా లేదని చెప్పారు. కంట్రాక్టర్స్ పైన ఫైన్ వేయవచ్చును; డిపార్టుమెంటల్ అయితే చర్య లేదని అంటున్నారు. కంట్రాక్టర్సు కోర్టుకు వెడితే ఆ ఫైను రద్దు అవటానికి అవకాశాలు ఉన్నవి. డిపార్టుమెంట్‌వారిని పనిష్‌చేస్తే వారు కోర్టుకు వెళ్లే అవకాశాలు తక్కువకనుక- Is it not a reflection on the department? ni the answer given by the Hon. Deputy Chiof Minister 68-69లో కొన్ని వర్క్స్ చేశామన్నారు. ఆ వర్క్స్ టెండర్స్ పిలిస్తే ఎంత డిఫరెన్సు సేవింగ్స్ వున్నవి?

శ్రీ జె. వి. నరసింగరావు:- సేవింగ్స్ వున్నవి కనుకనే ఆరంభించగలిగాము. 68-69లో చేసినదానిలో 2 లక్షల 17 వేలు సేవింగ్స్ వచ్చాయి. 69-70లో 9 లక్షల 14 వేలు సేవింగ్స్ వచ్చాయి. 70-71లో 3 లక్షల 11 వేలు—కాగితం మీద యీ సేవింగ్స్ సరిగా వున్నవి. మేము సూపరింటెండింగ్ ఇంజనీర్స్ కాన్ఫరెన్సులో డిస్కస్ చేసినపుడు కొందరు సూపరింటెండింగ్ ఇంజనీర్స్ క్వాలిటీలో మాకు కాస్త అనుమానం కనపడుతున్నదని అన్నారు. అయినప్పటికి నేను ఒప్పుకోకుండా దానిని

స్క్రమంగా అదేపద్ధతిన మెయిన్‌టెనెన్స్‌వర్క్స్ చేయటమే కాకుండా కేపిటల్‌వర్క్స్ కూడ 10 లక్షల వరకు ఎక్స్‌పరిమెంటల్‌గా ప్రతి సర్కిల్‌లో చేయమని ఆదేశించాను. అది ఆలోచనలో వుంది. I have not given up this in spite of anybody saying anything. I am anxious to see that departmental works are done departm ntally.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ):- అసలు ఈ కాంట్రాక్టింగ్ సిస్టమ్‌లో—కంట్రాక్టర్స్—తర్డ్ పార్టీ గవర్నమెంట్ వర్క్స్ చేయటం—అన్నదానిలో విపరీతమైన కరప్షన్ ఉన్నది అన్న విషయం ప్రభుత్వానికి తెలుసునా? తెలియదా? తెలియకపోతే అందరు శ్రీవైష్ణవులని అనవలసి వస్తుంది.

శ్రీ జె. వి. నరసింగరావు:- అన్ని రంగాలలో మంచివారు ఉంటారు. చెడువారు ఉంటారు. మంచిపనులు జరుగుతాయి. చెడుపనులు కూడ జరుగుతాయి.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:- మంత్రిగారు ఇంకొక డేమేజింగ్ స్టేట్‌మెంట్ చేశారు. ఇవన్నీ పేపర్ ప్రాఫిట్స్ అంటున్నారు. అసలు అవి యాక్చ్యువల్ ప్రాఫిట్స్ కావా?

శ్రీ జె. వి. నరసింగరావు:- అవి ప్రాఫిట్స్‌యే. అయితే క్వాలిటీ గురించి నేను అడిగితే—కొందరు సూపరింటెండింగ్ ఇంజనీర్స్ కాస్త అనుమానంగా చెప్పి, యీ విధానం మన పాలసీ జాగ్రత్తగా ఆలోచించాలని చెప్పారు. దానిలో దోషం ఏమీ లేదు. తప్పు ఏదన్నా వుంటే సవరించుకోవటం దోషం కాదు. ఇపుడు సేవింగ్ చాలా వున్నది కదా; క్వాలిటీ తగ్గటంవల్ల ఇంత సెవింగ్ అయిందేమోనని అంతే—నేను చెప్పాను. సేవింగ్స్ ఎక్కువ లేకపోయినా, క్వాలిటీ చెడకుండా పనులు జరగాలి అని, ఆ మెయిన్‌టెనెన్స్ వర్క్స్‌యే కాకుండా 10 లక్షల వరకు ఒరిజినల్ వర్క్స్‌ను ఒక్కొక్క సర్కిల్‌లో యీ సంవత్సరం ఎక్స్‌పరిమెంట్ చేయాలని అన్నాము.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:- ఈ వర్క్స్‌వల్ల ఎంతమంది అన్‌ఎంప్లాయిడ్ ఇంజనీర్స్‌కు ఎంప్లాయిమెంట్ దొరికిందో చెబుతారా?

శ్రీ జె. వి. నరసింగరావు:- 68-69లో 20 మంది అసిస్టెంట్ ఇంజనీర్స్, 46 మంది జూనియర్ ఇంజనీర్స్, 69-70 లో 20 మంది అసిస్టెంట్ ఇంజనీర్స్ 47 జూనియర్ ఇంజనీర్స్, 70-71లో 18 మంది అసిస్టెంట్ ఇంజనీర్స్, 47 మంది జూనియర్ ఇంజనీర్స్.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):- ఈ ఎక్స్‌పరిమెంట్ చేస్తున్నాము; దానికి ఆదేశాలు పంపించాము అన్నారు. మళ్లీ ఆలోచిస్తున్నాము అన్నారు. ఇన్‌స్ట్రక్షన్స్ పంపించినట్లా? లేక ఆలోచిస్తున్నట్లా? ఇచ్చినట్లా? ఇవ్వనట్లా?

శ్రీ జె. వి. నరసింగరావు:- మెయిన్‌టెనెన్స్ వర్క్స్ గత సంవత్సరం చేసినట్లుగా యీ సంవత్సరం చేయాలని ఆదేశించాము. ఒరిజినల్ వర్క్స్ ప్రతి సర్కిల్‌లో 10 లక్షల వరకు చేయాలని ఆదేశించాము. ఏ సర్కిల్‌లో ఎంత చేశారో ఇంకా తెలియదు. మొన్న మొన్ననే యీ కాన్ఫరెన్సు జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- దీనిని ఫేక్ ప్రోగ్రామ్‌లో తీసుకొంటు న్నారా? దీనికి అడ్మినిస్ట్రేషన్ ఏమిటి? కొత్త మనుష్యులను తీసుకొంటున్నారా? లేక వున్నవారి చేత చేయిస్తున్నారా? కొత్తగా ఏమైనా ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ క్రియేట్ అయినదా?

శ్రీ జె.వి. నరసింగరావు:- చెప్పాను కదా. ఈ సంవత్సరం 19 మంది అసి స్టెంట్ ఇంజనీర్స్, 37 మంది జూనియర్ ఇంజనీర్స్.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- ఆర్గనైజేషన్ గురించి చెప్పలేదు. సెపరేట్ ఆర్గనైజేషనా? దానిలో భాగంగా వుంటుందా?

శ్రీ జె. వి. నరసింగరావు:- ఆ వర్కు కొరకని వుంటుంది. ఆ వర్కు అయి పోయిన తర్వాత పోతారు.

Construction of an over-bridge at Sullurupet

222—

*648 (1783) Q.— Sri K. Muniswamy: (Satyavedu):- Will the hon. Deputy Chief Minister be pleased to state:

(a) whether there is any proposal with the Government to construct an over bridge at Sullurupet on the railway line which is passing in the midst of the town·

(b) if so, when; and

(c) if not, the reasons therefor?

Sri J.V. Narasinga Rao:-

(a) No, Sir.

(b) Does not arise.

(c) The road crossing the railway line in Sullurupet town is not under the control of R & B Department. Originally it was under the control of Zilla Parishad. It has since been handed over to the Commissioner, Atomic Energy.

శ్రీ కె. మునుస్వామి:- అధ్యక్షా, ఈ నాడు సూళ్లూరుపేటలో రాకెట్ సెంటర్ వల్ల ఎక్కువ డెవలప్‌మెంట్ జరుగుతున్నది. మెయిన్ పబ్లిక్‌తో సంబంధం ఉన్నటు వంటి ఆఫీసులన్నీ—తాలూకా ఆఫీసు, హాస్పిటల్, స్టేటుబ్యాంక్—అన్నీ రైల్వేలైన్ అవతల ఉన్నవి. కాబట్టి కనీసం అటామిక్ ఎనర్జీ వారికి రికమెండ్ చేసి అక్కడ ఓవర్‌బ్రిడ్జి కట్టటానికి ఆలోచిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు:- వారి దృష్టికి ఇది తీసుకువస్తాము.

శ్రీ టి. నాగేశ్వరరావు:- మంగళగిరిలో రైల్వేలైన్ వద్ద లెవల్ క్రాసింగ్‌గేటు మీద ఓవర్‌బ్రిడ్జి శాంక్షన్ అయినట్లు లోగడ మంత్రిగారు చెప్పారు. అది ఇంతవరకు ప్రారంభించబడలేదు. అది ముఖ్యమైన నేషనల్ హైవేస్ మీద ఉండి. గేటు వేసి నపుడు ట్రాఫిక్‌జామ్ హెవీగా వుంది. అది త్వరంగా చేపట్టేటట్లు చూస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు:- ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ రంగయ్య శెట్టి:- అధ్యక్షా. హైదరాబాద్ నుంచి బెంగుళూరుపోయే మెయిన్ రూట్‌లో ద్రోణాచలం దగ్గర చాలా ఇబ్బందిగా వుంది. అక్కడ ఓవర్ బ్రిడ్జి లేకపోతే చాలా యిబ్బంది కలుగుతున్నది. దానిని గురించి ప్రభుత్వంవారు ఆలోచిస్తారా?

శ్రీ జె.వి. నరసింగరావు:- ఈ సంవత్సరం తలపెట్టిన ప్రోగ్రామ్స్‌లో మాత్రం ఇది లేదు. అల్లాంటి ఇబ్బంది ఏదైనావుంటే ముందు ఆలోచిస్తాము.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం):- పట్టణాలు బాగా పెరుగుతున్నాయి. ట్రాఫిక్ పెరుగుతున్నది. కాబట్టి ఎక్కడెక్కడ ఈ ఓవర్ బ్రిడ్జెస్ అవసరమో చూచే దానికి ఒక కమిటీని ఎపాయింట్ చేస్తారా?

శ్రీ జె.వి. నరసింగరావు:- ఇవన్నీ నిర్ణయంచేసి ఒక ప్రోగ్రాం తీసుకొన్నాము. 70-71లో అనకాపల్లి, సామర్లకోట, తాడేపల్లిగూడెం, చిత్తూరు, పుత్తూరులలో తీసుకొంటున్నాము, 71-72 ప్రోగ్రాంలో కొండపల్లి, కాకినాడ, కుప్పం, ఆదోని తీసుకొనటానికి నిర్ణయం తీసుకొన్నాము.

శ్రీ సి. వి. కె. రావు:- కాకినాడ ఏ దశలో ఉంది?

Sri J. V. Narsinga Rao:- The estimates in respect of Kakinada is yet to be received from the Chief Engineer, Roads & Buildings.

శ్రీమని జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):- నిజామాబాద్‌లో ఆ బ్రిడ్జి విషయం ఏమైనా ఆలోచించారా?

శ్రీ జె. వి. నరసింగరావు:- వెడల్పు చేసే కార్యక్రమం త్వరగా ఆరంభించబడుతుంది.

## Panchayat Journal

223—

*60 (1056)Q.— Sri R. Mahananda (Darsi):- Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) the number of copies of "Panchayat Journal" being printed every month;

(b) what are the monthly establishment charges of the staff working for this "Journal";

(c) whether it is compulsory on the part of the Grama Panchayats to subscribe to this Panchayat Journal; and

(d) whether there is any proposal to reduce the expenditure on the publication on this journal?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy):-

(a) 18,500 copies.

(b) Rs. 1,233/- per month.

(c) Yes, Sir.

(d) The State Chamber of Panchayati Raj is taking steps to reduce expenditure on the production of the journal.

శ్రీ సి. వి. కె. రావు:- లేటెస్ట్ యిస్యూ ఆఫ్ జర్నల్‌లో కంటెంట్స్ ఏమిటో మంత్రిగారు చెప్పగలరా?

శ్రీ టి. రామస్వామి:- నా దగ్గర లేవు.

శ్రీ. ఎన్. రాఘవరెడ్డి:- ఇది ఎవరిదగ్గర ప్రచురిస్తున్నారు? ప్రైవేట్‌గా ప్రచురిస్తున్నారా? ప్రభుత్వ ప్రచురణాలయంలో ప్రచురిస్తున్నారా? ప్రభుత్వ ప్రచుర ణాలయంద్వారా ప్రచురించడానికి ఏర్పాటుచేస్తే కొంతఖర్చు తగ్గడానికి వీలు ఉంటుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.

శ్రీ టి. రామస్వామి:- ఇదివరకు ప్రభుత్వ పక్షాన్నే ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, లోకల్ అడ్మినిస్ట్రేషన్ ప్రింట్ చేసేవారు. చాంబర్ ఆఫ్ పంచాయతీరాజ్ వచ్చిన తరువాత వారే ప్రింట్ చేస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- (సత్తెనపల్లి) ప్రతి పంచాయతీ కూడ విధిగా కొనాలని ఉన్నది. వారికి డబ్బు యివ్వడమే కాకుండా వారికి యిచ్చే డబ్బులోనే తగ్గించుకొని యిస్తున్నట్లుగా ఇది డెవలప్‌చేసే పద్ధతి యున్నదా లేకపోతే వారి యిష్టం వచ్చినట్లు వ్రాస్తే అవన్నీ మమ్మల్ని చదవమంటారా?

శ్రీ టి. రామస్వామి:- వారు చెప్పినది నిజమే. కంపల్సరీగా ప్రతి పంచాయతి కావాలని గవర్నమెంటు యిచ్చే గ్రాంట్‌లో 5 రూపాయలు డిడక్ట్ చేస్తున్నాము. చేయకపోతే ఒకరూ కొనరు.

శ్రీ జి. లచ్చన్న:- పంచాయతి జర్నల్‌లో పంచాయతికి ఉన్నటువంటి ప్రాబ్లెమ్స్ వారికి ఉన్న గ్రీవెన్‌సెస్ ఏవో పంపించండి మేము ప్రచురిస్తామని ఏదైనా సర్క్యులర్ పంపడానికి ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి:- పంపిస్తే తప్పకుండా ప్రచురిస్తారు. ఇప్పుడు కూడా దానిలో డిస్కస్ చేస్తున్నారు. జి. ఓ. స్. కమ్యూనికేషన్స్, క్లారిఫికేషన్స్ కూడ దానిలో పబ్లిష్ చేస్తున్నారు.

శ్రీ జి. లచ్చన్న:- (సోంపేట) పంచాయతీ జర్నల్ పక్షంగా మీ యొక్క యిబ్బందులు ఏమిటో, గ్రీవెన్‌సెస్ ఏమిటో మాకు పంపుతూ ఉండండి అని సర్క్యులర్ పంపగలరా?

శ్రీ టి. రామస్వామి:- అదికూడ వారికి నేను సజెస్ట్‌చేస్తాను. నెక్స్ట్ జర్నల్‌లో పంచాయతీ సమితులు, పంచాయతీలు, జిల్లా పరిషత్‌లు మీకు ఏమైనా ప్రాబ్లెమ్స్ ఉంటే పంపండి అని.

Sri N. Ramachandra Reddy (Dornakal):- Is there any restriction that it should be run on no profit and no loss basis? If so what is done?

శ్రీ టి. రామస్వామి:- అదేమి లేదు. సాధ్యమైనంతవరకు లాభం వచ్చేలాగ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు:- చాంబర్ ఆఫ్ పంచాయతీరాజ్ అని ఒకటి ఉండేది. అది కోర్టుకువెళ్ళడం జరిగింది. ఇప్పుడు అది పని చేస్తున్నదా? దానికి అధ్యక్షులు ఎవరు? జర్నల్ యిదివరకు చాల రెగ్యులర్‌గా వచ్చేది. ఇప్పుడు ఒక నెలవస్తుంది. ఒక నెల రాదు. దానికి కారణం ఏమిటి? చాంబర్ మీద ప్రభుత్వానికి ఎంతవరకు కంట్రోల్ యున్నది? అది అటానమస్ బాడీయా, ఎవరు బాధ్యులు?

శ్రీ టి. రామస్వామి:- చాంబర్ ఆఫ్ పంచాయతీ పని చేస్తున్నది. అల్లూరిబాపినీడుగారు దానికి అధ్యక్షులు. బాగానే పని చేస్తున్నది. ప్రతి మన్త్ వస్తుంది. శాసన సభ సభ్యులకు, శాసనమండలి సభ్యులకు అందరికి పంపిస్తున్నారు.

డా. టి. ఎస్, మూర్తి:- (వరంగల్లు) అది సరిగా రావడం లేదు. నాలుగు నెలలకు ఒకమారు నాలుగు కాపీలు వస్తాయి. లేకపోతే నాలుగు నెలలది కలిపి యిప్పుడు వస్తుంది. దానివల్ల ఉపయోగం లేకుండా పోతున్నది. రెగ్యులర్‌గా వచ్చేటట్లుగా: చూస్తారా?

టి. రామస్వామి:- రెగ్యులర్‌గా వస్తున్నాయని వారు చెప్పినారు. తమరు చెప్పినది వారికి తెలియపరుస్తాను. రెగ్యులర్‌గా ప్రతినెల పంపించమని యిన్‌స్ట్రక్షన్స్ యిస్తాను.

Transer of Teachers in Ongole, Nellore and Guntur Districts.

224—

*62 (1061) Sri R. Mahananda:- Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) how many transfers of teachers are ordered by the Panchayat Samithis in Ongole, Nellore an Guntur Districts from July, 70 to up to the end of September 70;

(b) Were all these transfers duly approved by the District Educational Officers;

(c) Were there any representation againast those transfers; and

(d) What is the action taken by the Government in the case of irregular transfers, if any?

Sri T. Ramaswamy.

a. Ongole District — 335
Nellore District— 143
Guntur District— 193

b. The number of transfers approved by the District Educational Officers are as follows :-
Ongole District — 24
Nellore District —67
Guntur District —Nil,

c. & d. Yes, Sir. The representations against the transfer orders received are being examined in consultation with the Block Development Officers, District Educational Officers and Secretary, Zilla Parishads concerned.

శ్రీ ఎ. మాధవరావు:- మామూలుగా టీచర్స్‌ను మూడు సంవత్సరాలకు మార్చ కూడదని యున్నది. మూడు సంవత్సరాలలోపల 6 నెలల వారు ఎవరైనా ఉన్నారా? ఉంటే వారిని గురించి ఆలోచించారా?

శ్రీ టి. రామస్వామి:- మూడు సంవత్సరాల లోపువారు కూడ కొంతమంది ఉన్నారు. కాని యివన్నీ రెగ్యులర్‌గా చేసినట్లు కనబడడం లేదు. అందుకని We are taking explanation of the B. D. O., remarks of the B. D. O. and the Secretary of the Zilla Parishad దానిమీద ఆలోచించి ఏమి యాక్షన్ తీసుకోవాలో ఆలోచిస్తాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- 70 వ సంవత్సరం సెన్సస్ యియర్ కనుక ట్రాన్స్‌ఫర్స్ చేయకూడదని సెన్సస్ డైరక్టర్ ఆర్డర్ యిచ్చినప్పటికి లెక్క చేయకుండా అన్ని జిల్లాలలో ట్రాన్స్‌ఫర్స్ జరిగినాయని తమరు చెప్పినదానిని బట్టి అర్థం అవుతున్నది. గవర్నమెంట్ ఆర్డర్‌ను కూడ ధిక్కరించి జరగడానికి కారణాలు ఏమిటి? అట్లా చేసినవారిపై ఎందుకు చర్య తీసుకోకూడదని అడుగుతున్నాను.

శ్రీ టి. రామస్వామి:- వారు ఎందుకు చేశారో కారణాలు నన్ను చెప్పమంటే నేను ఏమి చెప్తాను. అడిగాము. వారు కారణాలు చెప్తారో చెప్పిన తరువాత యాక్షన్ తీసుకుంటాము. బి. డి. ఓస్. చేసిన ట్రాన్స్‌ఫర్స్ యివి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ప్రభుత్వ జి. ఒ. లనే ఖాతరు చేయకపోతే వాళ్ళపైన అడిగేది ఏమి ఉండదా?

శ్రీ టి. రామస్వామి:- తప్పకుండా చర్య తీసుకుంటాము. ఎక్స్‌ప్లనేషన్ వచ్చిన తరువాత తీసుకుంటాము.

శ్రీ జి. లచ్చన్న:- అక్రమ ట్రాన్స్‌ఫర్స్ జరిగినాయని ప్రభుత్వానికి ఏ తేదీనాడు వచ్చినది. ప్రభుత్వం ఏ తేదీనాడు రిపోర్ట్ కాల్‌ఫర్ చేశారో చెప్పగలరా?

శ్రీ టి. రామస్వామి:- మూడు జిల్లాల విషయం. ఒక పంచాయతీ సమితిది కాదు. నా దగ్గర యిన్‌ఫర్మేషన్ వున్నది అనుకోండి. అవన్నీ చదవమంటే చదవడానికి నాకు అభ్యంతరం లేదు. నా దగ్గరకు వచ్చినవాటుకు అన్ని ఆర్డర్స్‌కు స్టే యిచ్చాను. స్టే చేసి వారియొక్క రిమార్క్స్ కొరకు వ్రాశాను.

శ్రీ జి. లచ్చన్న:- స్టే చేశాము. రిపోర్ట్ కాల్‌ఫర్ చేశాము అంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- స్టే చేసిన ఆర్డర్స్ వారు ఒబే చేశారా లేదా?

శ్రీ. టి. రామస్వామి:- స్టే చేసిన ఆర్డర్స్ ఒబే చేసినారు. అదివరకే రిలీవ్ అయిపోతే చేయలేదు.

శ్రీ కె. మునుస్వామి:- ఒంగోలు జిల్లా ఫారమ్ అయ్యేటప్పుడు నెల్లూరు డిస్ట్రిక్ట్‌లో ఉండే వారిని అన్ని కాటగరికు ఆప్షన్ అడిగారు. ఎక్సెప్ట్ టీచర్స్. ఈ ఒంగోలు బార్డర్‌లో ఉండేవారు అధమపక్షం 75 మంది టీచర్స్ సూళ్లూరుపేటలో వర్క్ చేస్తున్నారు. వారికి ఆప్షన్ అడిగేటటువంటి ఛాన్స్ కల్పించి వారి పేరెన్స్‌కు రిక్వెస్ట్ ప్రకారం చేస్తారా?

శ్రీ టి. రామస్వామి:- నిజంగా అది ఉంటే అంతమంది ఉన్నట్లయితే రిక్వెస్ట్ చేస్తే చూస్తాము.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:- టీచర్స్ గాని ఎన్. జి. ఓస్ గాని ట్రాన్స్‌ఫర్స్ అయినప్పుడు విథిన్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్ చేయాలని ఉన్నదా? లేకపోతే తెలంగాణ వారిని కూడ ఆంధ్రప్రాంతానికి ఎన్. జి. ఓస్ ను, టీచర్స్ ట్రాన్స్‌ఫర్ చేసిన సంఘటనలు ఉన్నాయా?

శ్రీ టి. రామస్వామి:- బి. డి. ఓ. లు ట్రాన్స్‌ఫర్ చేసిన టీచర్స్....

Sri N. Ramachandra Reddy:- I am asking the real position. I am not asking about the individual.

శ్రీ టి. రామస్వామి:- అవుట్ సైడ్ ది డిస్ట్రిక్ట్ చేయాలంటే ప్రభుత్వం చేయాలి.

శ్రీ జి. లచ్చన్న:: ట్రాన్స్‌ఫర్స్ చేసే అధికారం బి. డి. ఓ. లవి అంటున్నారు, బి. డి. ఓ. లు పర్సనల్ ఫైల్ సమితి ప్రెసిడెంట్ చేతిలో ఉన్నది మేము ఏమి చేస్తాము అంటున్నారు. ఇవి సమితి ప్రెసిడెంట్ బాధ్యత మీద జరుగుతున్నాయా? బి. డి. ఓ. తనంతట తానే చేస్తున్నాడా అనే విషయం పరిశీలించి ఎవరు తప్పు చేస్తె వారిమీద ఏమి చర్యలు తీసుకో దలచుకొన్నారో తెలవిస్తారా?

శ్రీ టి. రామస్వామి:- బి. డి. ఓ. బాధ్యతమీద చేయాలి. ఎవరి బెదరింపుల వల్ల చేసినా వాడు చేసినది తప్పు అయితే వాడే అనుభవించాలి.

శ్రీమతి విమలాదేవి:- (చెన్నూరు) బి. డి. ఓ. గారు బదిలీ చేసిన తరువాత ప్రభుత్వంవారి దృష్టికి తీసుకువస్తె మీరు స్టె యిచ్చిన కేసులను బి. డి. ఓ. ధిక్కరించి వేస్తున్నారు. బి. డి. ఓ. మీద ఏమి యాక్షన్ తీసుకుంటారు?

శ్రీ టి. రామస్వామి:- అటువంటి ధిక్కరణ ఉంటే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. అది నాకు రాలేదు.

శ్రీమతి విమలాదేవి:- మీరు యిచ్చిన స్టేలు రెండు వాపస్ పంపిస్తె నేను డి. ఇ. ఓ. దగ్గరకు వచ్చి డి. ఇ. ఓ. చేత వ్రాయించాను. తరువాత మీ దగ్గరకు కూడ వచ్చి ఉండవచ్చు.

శ్రీ టి. రామస్వామి:- బహుశః నిన్న యిచ్చిన స్టె గురించి చెపుతున్నారేమో? నా దగ్గరకు రాలేదు.

డా. టి. ఎస్. మూర్తి:- జూలై టు సెప్టెంబరు 70 లో ట్రాన్స్‌ఫర్స్ జరిగాయని చెప్పారు. దానిమీద కంప్లయింట్స్ వచ్చినాయని చెప్పారు. ఇంకా ఎంక్వయిరీ చేస్తున్నాము అంటున్నారు. సంవత్సరం దాటిపోయింది. వారు ఎంక్వరీ చేసి ఏమి యాక్షన్ తీసుకుంటారు? సెన్‌సస్ జరిగేటప్పుడు వద్దు అని జి. ఓ. పంపిస్తే కూడ వాళ్ళు ధిక్కరించి చేస్తేకూడ యింతసేపు అలస్యం ఏమిటి? జి. ఓ. లకు ఏమి విలువ లేనట్లా? డిసెంట్రలైజేషన్ కంప్లీట్ అధారిటీ వారికి యిచ్చినట్లా? దానిని గురించి ఏమి యాక్షన్ తీసుకున్నారో తెలియడం లేదు.

శ్రీ టి. రామస్వామి:- యాక్షన్ తీసుకోడానికి కూడ ప్రొసీజర్ యున్నది. ముందు రిపోర్ట్ తెప్పించాలి. తరువాత వారిని ఎక్స్‌ప్లనేషన్ అడగాలి. తరువాత షో కాజ్ నోటీస్ యివ్వాలి. అప్పుడు యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు:- భద్రాచలం అన్నారు. భద్రాచలం ఆంధ్ర రీజియన్‌లో ఉన్నదా? తెలంగాణ రీజియన్‌లో ఉన్నదా?

శ్రీ టి. రామస్వామి:- త్రిశంకు స్వర్గంలో యున్నది. తెలంగాణాలో యున్నది గాని అచ్చట ఉన్న వాళ్ళు మాత్రం నాకు తెలిసినంతవరకు They are not mulkies.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు):- గుంటూరు జిల్లాలో అమృతలూరు పంచాయితీ సమితిలో మేనేజర్ ఫుల్ అడిషనల్ చార్జి లేకపోయినా మొన్న 30 వ తారీఖున 26 మంది టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. దానిమీద జిల్లా పరిషత్‌కు అన్ని చోట్లకు రిపోర్ట్స్ వచ్చినాయి. దానిమీద యింతవరకు యాక్షన్ తీసుకోలేదు.

శ్రీ టి. రామస్వామి:- మొన్న 30 వ తేదీ రిపోర్ట్ అప్పుడే వస్తుందా? అంత త్వరగా వస్తే చాల గొప్ప విషయం.

శ్రీ సి. వి. కె. రావు:- ప్రతి జిల్లాలో ఎమ్. ఎల్. ఎ. లకు కోటా ఆఫ్ టీచర్స్ అప్పజెప్పి ట్రాన్స్‌ఫర్స్ చేయవచ్చునా చేయకూడదా అనే ప్రపోజల్ ఇలోచిస్తారా?

(No answer)

Sri C. V. K: Rao:- I raise a roint of order.

Mr. Speaker;- There is no point of order.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:- ప్రతి జిల్లాలోను యిదే ఉన్నది ఇవన్నీ పరిశీలించి దానిపైన యాక్షన్ తీసుకుంటారా? సమితులలో జిల్లా పరిషత్‌లలో ఉన్న టీచర్స్ అందరిని ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు యిచ్చేసి ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి:- ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు యిచ్చే ఆలోచన ఏమి లేదు. రెండవది ఆలోచిస్తాము.

శ్రీ టి. రామస్వామి:- ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు యిచ్చే ఆలోచన ఏమీ లేదు. రెండవది ఆలోచిస్తాం.

శ్రీ కె. గోవిందరావు:- వి.ఎల్.డబ్ల్యూస్. అయితేనేమి, టీచర్సు అయితేనేమి, యీ పీరియడ్‌లో ఏ విధంగా వారి ట్రాన్స్‌ఫర్స్ జరిగినవో అన్ని జిల్లాల నుంచి రిపోర్టుస్ తెప్పించుకొని, గవర్నమెంటు ఆర్డర్సుకు వ్యతిరేకంగా చేసినందుకు వారిపై స్పష్టమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి. రామస్వామి:- అది చాలా కష్టం—అన్ని జిల్లాలనుంచి తెప్పించడం కంప్లెయింట్స్ వుంటే......

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వారు జి.ఓ.ను ఖాతరు చేయనప్పుడు ఎందుకని రిపోర్ట్సు అన్ని జిల్లాలనుంచి తెప్పించి కఠినమైన చర్యలు తీసుకోకూడదు? అది వారి స్వంత రాజ్యం అయిపోయింది అక్కడ.

(జవాబు లేదు)

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:- ఈ ట్రాన్స్‌ఫర్స్ అక్రమంగా జరిగినవి. ప్రతిసారి శాసనసభలో ఈ విషయం వస్తున్నది. టమిళ్‌నాడు ప్రభుత్వం చేసినట్లుగా—జిల్లా పరిషత్తు స్థాయిలోనే, కలెక్టరు, జిల్లా పరిషత్తు చైర్మన్, ఎం. ఎల్. ఎ. కలసి ఒక సంఘంగా ఏర్పడడం, అదేవిధంగా సమితి లెవెల్‌లో కూడా బి.డి.ఓ., సమితి ప్రెసిడెంటు, యింకా ఎవరయినా ఒకరిద్దరు నానఫిషియల్ మెంబర్సు కూర్చుని వీటిని చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. అటువంటి ప్రతిపాధన ఇక్కడ కూడా ఆలోచనలో వుందా?

శ్రీ టి. రామస్వామి:- అటువంటిదేమీ ఆలోచనలో లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- టీచర్సు విషయంలో మొత్తం ఈ పవర్ అంతా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకైనా అప్పగించండి. లేకపోతే, అప్పీలు చేయాలంటే పదిహేను రూపాయల స్టాంపు పెట్టవలసి వస్తున్నది. స్టాంపు డ్యూటీ పదిహేను రూపాయలు. ఇది వారికి ఏమాత్రం అందుబాటులో లేనిది. దీనిని తీసివేస్తారా?

శ్రీ టి. రామస్వామి:- వారి మొట్టమొదటి ప్రశ్నకు సమాధానం చెప్పాను. ఆ ఆలోచన ప్రభుత్వానికి లేదు—ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు అప్పగించే విషయం. ఈ 15 రూపాయల స్టాంపు డ్యూటీ అనేది ఆక్టులో వున్నది, నిజమే, అది కొంచెం కష్టంగానే వున్నది. అది ఆలోచిస్తాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- దానికి అమెండుమెంటు వారు తీసుకువస్తే అపోజిషన్ ఒప్పుకుంటుంది. అపీలు చేసుకోవాలంటే 15 రూపాయల స్టాంపు పెట్టాలంటే అది ఎంత కష్టమో ఆలుచించండి. దానిని సవరించడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ టి. రామస్వామి:- అది చాలా కష్టం. కాబినెట్‌లో పెట్టాలి. అక్కడ ఒప్పుకొన్న తర్వాత, తగిన అమెండుమెంటు తీసుకురావాలి. ఇదంతా వుంది.

శ్రీ మాలె వెంకటనారాయణ (ఏలూరు):- ఇప్పుడు జిల్లాపరిషత్తులలో ఉద్యోగాలు చేసే భార్యాభర్తలను చాలా దూరానికి వేసేస్తున్నారు. వారిని ఒకచోటనే వుంచాలని గవర్నమెంటు ఆర్డర్సు వున్నాయి. కాని వారిని చాలా దూరంగా వేసేస్తున్నారు. ఇదీ చాలా కష్టమైనది. రెండు కుటుంబాలువారు నడుపుకోవలసి వస్తుంది. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ టి. రామస్వామి:- తప్పకుండా. అటువంటి కేసెస్ వుంటే, నా దృష్టికి తీసుకు వస్తే, ఆలోచిస్తాను.

శ్రీ ఎం. సి. హెచ్. నాగయ్య (మార్కాపూర్):- ఈ పంచాయితీ సమితివారి యాజమాన్యంలో అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లోగాని, ఎలిమెంటరీ స్కూల్స్‌లోగాని

తగిన టీచర్స్ లేకుండా నడుపుతున్నారు. డి.పి.ఐ. నుండి రావలసిన ఫండ్స్ రాలేదని డి.ఇ.ఓ. గారు చెప్పడం, పోస్టులు ఫిలప్ చేయకపోవడం, జరుగుతున్నది. ఈ పరిస్థితిని సరిచేయడానికి తగు చర్యలు వెంటనే తీసుకుంటారా?

శ్రీ టి. రామస్వామి:- ఇవాళ నేను కూడా యిక్కడ వున్నాను—విద్యామంత్రి గారు సమాధానం చెప్పారు. సరిచేయడానికి ప్రయత్నం చేస్తాం.

## Constitution of District Educational Councils

225—

*1030 (836):-Q.— Sri C.V.K. Rao:- Will the hon. Minister for Education be pleased to state:

(a) whether there is any proposal with the Government to constitute District Educational Councils; and

(b) if so, when will this proposal come into effect?

The Minister for Education (Sri P. V. Narasimha Rao):-

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ సి. వి. కె. రావు:- డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ కౌన్సిల్స్‌ను ఫారమ్ చేస్తున్నట్లుగా చాలా హయ్యర్ క్వార్టర్స్‌నుంచి వినబడుతున్నది. అటువంటిది పత్రికలలో కూడా నేను చూశాను. ప్రభుత్వం కూడా చదువుతుందనుకుంటాను. అటువంటిదేమీ లేదని అంటే మీకు శ్రమ తగ్గేది కదా.

శ్రీ పి. వి. నరసింహారావు:- మీకు శ్రమకలిగినందుకు విచారం కలుగుతున్నది కాని, ఎవరు ఆవిధంగా చెప్పారో, ఏ స్థాయిలో చెప్పారో, ఏ సందర్భంలో చెప్పారో నాకు తెలియదు. ప్రస్తుతం అటువంటి ప్రపోజల్ కూడా ఏమీలేదని మనవి చేస్తున్నాను.

## Construction of Buildings for Government Colleges

226—

*1040 (1243) Q.— Sri R. Satyanarayana Raju (Narsapur):- Will the hon. Minister for Education be pleased to state:

(a) The number of Government colleges in the state functioning in Government Buildings and in private buildings; and

(b) when will Government construct buildings for the latter category?

The Minister for Education (Sri P. V. Narasimha Rao):-

(a)

| | Andhra | Telangana |
|---|---|---|
| Government ... ... | 19 | 13 |
| Zilla Parishad School Buildings (temperarily) ... | 4 | — |

| | | |
|---|---|---|
| Municipal School Buildings | | |
| Govt. College, Palakol (temporarily) | 1 | — |
| Rented ... ... | 2 | 2 |
| Rent free ... ... | 3 | 2 |
| | 29 | 17 |

(b) Construction of buildings for the Government Colleges now located in private buildings will be taken up on priority basis subject to availability of funds under Plan.

The construction of semi-permanent structures for the following Govt. Colleges is now taken up:-

1. Govt. College, Palakole.
2. Govt. College, Gudur.
3. Govt. College, Razole.
4. Govt. College, Macherla.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇదివరకు మూడేళ్ల కొకసారి ఈ బిల్డింగ్సు మెయిన్‌టెనెన్సు కొరకు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు గ్రాంట్సు విడుదలచేసేది. ఇప్పుడలాంటిదేమీ లేకుండా పోతున్నది. రెగ్యులర్‌గా వీటి మెయిన్‌టెనెన్సు కొరకు ప్రభుత్వం కావలసిన నిధులను ఎందుకు విడుదల చేయకూడదు?

శ్రీ పి. వి. నరసింహారావు:- మెయిన్‌టెనెన్స్ ప్రోగ్రాం వుంది. అయితే డబ్బు లేకపోవడం వలన, ఎక్కువగా యివ్వడం జరగలేదు. అందుకు ప్రయత్నం చేస్తూనేవున్నాం. వీలయినంతవరకు యివ్వడం జరుగుతుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:- ఇప్పుడు ప్రైవేట్ బిల్డింగ్సులోకూడా స్కూల్సు నడిపిస్తున్నారు. Sir, a five-year old girl was killed and another 50 students got injuries when a portion of roof of a class-room collapsed yesterday morning in a school at Osman Shahi, and at that time it was stated that a teacher was taking lessons in the class-room. ఈ విధంగా పిల్లలు చచ్చిపోతున్నారు. ప్రభుత్వం యిప్పటికయినా ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని, తగు చర్యలు తీసుకుంటుందా?

శ్రీ పి. వి. నరసింహారావు:- ఇప్పుడు స్కూల్సు నడిచే ఏ భవనమయినా సరే సరిగా లేదంటే వెంటనే అక్కడనుంచి మార్చడానికి ప్రయత్నం చేస్తున్నాం. కాని ఒక్కొక్కప్పుడు అది సాధ్యపడదు. దురదృష్టవశాత్తూ ఎక్కడయినా యిటువంటి సంఘటన జరిగితే జరిగివుండవచ్చు. కాని, ఎక్కడయినాసరే, మేము ఇక్కడ స్కూలు నడపడానికి వీలులేని పరిస్థితులున్నాయని రిపోర్టు చేస్తే వెంటనే దానిని అక్కడనుండి మార్చడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఎక్కడయినా యీ విధంగా ఎక్సెప్షనల్‌గా జరిగితే జరిగివుండవచ్చు.

Appointment of Legislators to the Governing Bodies of Colleges

227—

*1051 (1266) Q.— Sri R. Satyanarayana Raju:- Will the hon. Minister for Education be pleased to state:

(a) whether there is any proposal with the Government to appoint the M.L.As. and M.L.Cs. of that area as members of the Governing bodies of the Government and non-Government Colleges in the State: and

(b) if so, whether a copy of the rules pertaning to it will be placed on the Table of the House?

Sri P.V. Narasimha Rao:-

(a) No, Sir.

(b) Does not arise.

Absorption of Teachers into Government Service

228—

*1081 (1354) Q.— Sri D. Venkatesam:- Will the hon. Minister for Education be pleased to state:

whether the teachers who have opted for Government Service have been absorbed into the Government Service in different districts ;

(b) if so, the number of teachers who gave their willingness for absorption into Government Service in Chittor District;

(c) whether the teachers who have not given their willingness for absorption to Government Service have been transferred from Junior Colleges to other Z. P. High Schools in the Districts; and

(d) what are the conditions for absorption into the Government Service for the employees from Z. P. Service?

Sri P.V. Narasimha Rao:-

(a) The teachers have not yet be n absorbed.

(b) Does not arise.

(c) Does not arise.

(d) The matter is under consideration of the Government.

శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల):- ఫిజికల్ డైరెక్టర్సునుగాని, టెక్నికల్ స్టాఫ్‌ను గాని, గవర్నమెంటు స్కూల్సులోగాని, జూనియర్ కాలేజెస్‌లోగాని అబ్జార్బ్ చేసుకొనే నిమిత్తం ఆప్షన్ యివ్వవచ్చునని జి.ఓ, ఏమైనా ప్రభుత్వంనుంచి తీశారా? ఫిజికల్ డైరెక్టర్సు, క్రాఫ్ట్ టీచర్సు, డ్రాయింగ్ మాస్టర్స్ మొదలయిన టెక్నికల్ స్టాఫ్ వుంది. జిల్లా పరిషత్తుల హండోవర్‌లో పనిచేస్తున్నవారు వున్నారు. వారిని గవర్నమెంటు స్కూల్సులోను, కాలేజెస్‌లోను తీసుకోవచ్చుననే జి.ఓ. వుందా?

శ్రీ పి. వి. నరసింహారావు:- జిల్లా పరిషత్తుల క్రింద వుండే ఉపాధ్యాయులను జూనియర్ కాలేజీలలో అవసరమైనంతవరకు తీసుకుంటున్నారు. క్రాఫ్ట్ టీచర్సుకు జూనియర్ కళాశాలల్లో అవసరం ఉండదు. వారు జిల్లాపరిషత్తులలోనే ఉంటారు.

శ్రీ కె. మునిస్వామి:- గవర్నమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేయాలని ఎందుకు కోరుతున్నామంటే గవర్నమెంటు సర్వీసు ఉంటేనే డిప్యూటీ ఇనస్పెక్టరు, స్కూల్సు ఇనస్పెక్టర్లుగా ప్రమోషను దొరుకుతుంది. సమితులలోను, జిల్లా పరిషత్తులలోను వుండడంవల్ల వారికి అవకాశం లేకుండా వుంది. వారికి ఆ అవకాశం యివ్వాలని కోరుతున్నాము.

శ్రీ పి. వి. నరసింహారావు:- క్రాఫ్ట్ టీచర్సును తీసుకుని జూనియర్ కాలేజీలలో ఏమి చేసుకోవాలి? వారికి సంబంధించి నియమాలు, ప్రమోషన్లు ఆలోచించాలంటే దట్ కెన్ బి అండర్‌స్టుడ్.

## Loans to unemployed Veterinary Graduates

229—

*1401 Q.— Sri Dhanenkula Narasimham (Udayagiri).- Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether the Government will advance loans to unemployed veterinary graduates for starting dairy farms; and

(b) if so, the amount of loan that will be given by the Government?

The Minister for Agriculture (Sri Kakani Venkata Ratnam):-

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ సి. జంగారెడ్డి:- ఇవ్వకపోతే వారి బ్రతుకు ఎట్లా?

శ్రీ కాకాని వెంకటరత్నం:- పశువులు కొనడానికి ప్రత్యేకంగా వ్యక్తులకు రుణాలు యిస్తారుకాని ఫారమ్సు పెట్టుకోవానికి ఉద్యోగులకు రుణాలు యివ్వరు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పట్టభద్రులైన డాక్టర్లకు ఉద్యోగాలు లేనివారికి ఇవ్వాలని అడిగింది. ఉద్యోగంలో ఉన్నవారికి కాదు. ఉన్నది అమ్ముకుని చదువుకున్నాడు. ఉద్యోగం లేదు. అప్పు ఐనా ఇస్తే పాల పరిశ్రమ పెట్టుకుని బ్రతుకుతాడు.

శ్రీ కాకాని వెంకటరత్నం:- ప్రభుత్వం వారికి రుణాలు యివ్వడం లేదు.

శ్రీ జి. లచ్చన్న:- ఇంజనీర్లకు, మెడికల్ గ్రాడ్యుయేట్లకు కేంద్రప్రభుత్వం ఉద్యోగాలు లేనివారి విషయంలో అనేక స్కీములు ఆలోచించేటప్పుడు వెటర్నరీ గ్రాడ్యుయేట్సు గురించి ఆలోచన లేదని మంత్రిగారన్నారు. సరే, ఇప్పుడైనా ఆలోచించడం కనీస ధర్మమని అనుకోడం లేదా?

శ్రీ కాకాని వెంకటరత్నం:- ఇప్పుడు ఏమీ చెప్పలేను.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు:- వెటర్నరీ గ్రాడ్యుయేట్స్ ఎంతమంది

నిరుద్యోగులుగా వున్నారో చెబుతారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:- ఆంధ్ర ప్రాంతంలో 185 మంది వున్నారు. తెలంగాణా ప్రాంతంలో 35మంది వున్నారు. వీరుకాక ఈ సంవత్సరం మరొక 40 మంది వస్తారని అనుకుంటున్నాము. ఇంకా రాలేదు. లిస్టు తయారైతే వారుకూడా వస్తారు.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు:- వారు ఎంతకాలంగా నిరుద్యోగులుగా ఉన్నారనేది ఆలోచన వుండాలి కదా.

శ్రీ కాకాని వెంకటరత్నం:- ఆంధ్ర ప్రాంతంలో 1969 సంవత్సరంవారు 100 మంది, 1970 సంవత్సరంవారు 85 మంది వున్నారు. ఈ సంవత్సరం 1971 మరొక 40 మంది వస్తారని అనుకుంటున్నాము. సాధ్యమైనంతవరకు హాస్పిటల్సు పెడుతున్నాం. ఈ సంవత్సరం 50 మందికి వుద్యోగాలు యిచ్చాం. సాధ్యమైనంతవరకు చేస్తున్నాము. సంవత్సరానికి 200 మంది వస్తున్నారు. వీరందరిని ఏమి చేయాలనే దానిపై యింకా నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ కె. సి. రంగయ్యశెట్టి (సింగనమల):- రాయలసీమలో ఎంతమంది నిరుద్యోగులు వున్నారు? వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకంగా ఏమైనా ఏర్పాటుచేస్తారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:- రాయలసీమ అని మరొకటి అని కాదు. ఆంధ్ర ప్రాంతంలో 200 మంది పైచిలుకు అన్నాను.

శ్రీ మాలె వెంకటనారాయణ:- ఇంతమంది నిరుద్యోగులుగా వున్నప్పుడు ప్రయివేటు ప్రాక్టీసు పెట్టుకోడానికి ప్రభుత్వం సహాయం చేస్తుందా?

శ్రీ కాకాని వెంకటరత్నం:- వారు ప్రయివేటు ప్రాక్టీసు పెట్టుకుంటే మంచిదే. ప్రజలకు వుపయోగం వుంటుంది.

230— Export of the Ongole Breed Cattle

*1404 Q.— Sri Dhanenkula Narasimham:- Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) the names of countries to which Ongole breed cattle are being exported; and

(b) the amount realised by the State by such exports during 1960-70?

The Minister for Agriculture (Sri Kakani Venkata Ratnam):-

(a) Ongole breed of cattle are not being exported to any foreign country.

(b) Does not arise.

శ్రీ జి. లచ్చన్న:- ఇతర దేశాలకు ఎగుమతి లేదన్నారు. డిమాండు లేకనా, ప్రభుత్వమే ఒక పాలసీ పెట్టుకుని ఎగుమతి చేయడం మానివేశారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:- ప్రభుత్వం ఎగుమతి చేయడం మాత్రం ఎప్పుడూ

లేదు.

శ్రీ జి. లచ్చన్న:- డిమాండు వుందా, లేదా?

శ్రీ కాకాని వెంకటరత్నం:- లేదు.

Rail-R.T.C. Bus collision between Mandavalli-Kaikalur

231—

*671 (1860) Q.— Sri Ch. Panduranga Rao (Kaikalur):- Will the hon. Minister for Transport be pleased to state:

(a) whether any enquiry was conducted into the Rail-R.T.C. bus collision that took place on 6-8-1970 at the un-manned level crossing between Mandavalli-Kaikalur in Krishna District;

(b) if so, what are the findings of the enquiry;

(c) whether any compensation was paid to the victims; and

(d) if so, by whom and to whom and how much?

The Minister for Transport (Sri M.N. Lakshminarasaiah):-

(a) Departmental enquiry was conducted by the R.T-C. Officials and also the Railways have conducted their own euquiry. The Police have also conducted the enquiry into this collision. It is learnt thatthe Bus Driver has been charge-sheeted and the criminal case is pending.

(b) In view of the fact that the case is under enquiry in the Court of Motor Accidents Claims Tribunal, the matter is sub-judice now. The findings of the departmental enquiry cannot be disclosed at this stage.

(c) No, claims for compensation have been filded by the next of kin in the Motor Accidents Claims Tribunals.

(d) A.P.S R.T.C. has made ex-gratia payment at a rate of Rs 300/- each to the next of kin of the deceased and Rs. 200/- each to those seriously injured. Statements of ex-gratia amount paid are placed on the table of the House.

(Enclosure to LAQ No. 1860 (starred) by Sri Ch. Panduranga Rao, M.L.A.

STATEMENT OF EX-GRATIA AMOUNT PAID IN RESPECT OF DECEASED PERSONS
(Placed on the Table of the House)

| Sl. No. | Name of the deceased | Address | Amount paid | Payment made to | Relationship with deceased |
|---|---|---|---|---|---|
| 1. | Chinnamsetti Satyanarayana | Fourth Ward, Korukollu. | Rs. 300/- | Chinnamsetti Musalamma | Wife |
| 2. | Numma Mahankalaswamy | Vemavarapupadu (P.O.), Kaikalur Tq., Krishna Dist. | 300/- | Numma Syamalamba | Wife |
| 3. | Neelam Nancharamma | Tamarakollu (P.O.), Kaikalur Tq., Krishna Dist. | 300/- | Neelam Venkateswara Rao | Son |
| 4. | Uppalapati Venugopalarao | Tamarakollu, Kaikalur Tq., Krishna Dist. | 300/- | Uppalapati Damayanti | Wife |
| 5. | Kotti Rajeswaramma | w/o Kotti Satyanarayana, Kamalapuram, Masulipatnam Taluq, Krishna Dist. | 300/- | Kotti Salyanarayana | Husband |
| 6. | Inti Kornelu | Ramavaram, Kaikalur Tq., Krishna Dist. | 300/- | Inti Maruthamma | Wife |
| 7. | Kattireddi Nagaratnamma | D/o Kattireddi Satyanarayana, Chinapolleru, Bhimavaram Tq., W.G. Dist. | 300/- | Katireddi Satyanarayana | Father |
| 8. | Unidentfied | | | | |
| 9. | Unidentified | Total: Rs. | 2,100/- | | |

(Enclosure to LAQ No. 1860 (starred) by Sri Ch. Pandurangn Rao, M.L.A.)

STATEMENT OF EX-GRATIO AMOUNT PAID TO THE SERIOUSLY INJURED PERSONS

(Plaeed on the table of the House)

| S. No. | Name of injured | Address | Amount |
|---|---|---|---|
| 1 | M. Veerabhadra Rao | Vemavarappadu, Kaikalur Tq., Krishna Dist. | Rs. 200/- |
| 2. | Sri Sanyasi | Surpanch, Prodduvaka, Kaikalur Tq , Krishna Dist. | 200/- |
| 3. | Volugu Bharati | W/o Krishna Rao, Carpenter, Tamarakollu, Bhimavaram Tq | 200/- |
| 4. | Kattireddi Jagadamba | W/o Kattireddi Satyanarayana, Chinapolleru, Bhimavaram Tq., W.G. Dist. | 200/- |
| 5. | Javvadi Pitchayya | Hotel Proprietor, Vemavarappadu, Kaikalur Tq., Krishna Dt. | 200/- |
| 6. | Nandiboyina Venkateswara Rao | Korukollu, Kaikalur Tq. | 200/- |
| 7. | M Markandeyulu | Vemavarappadu, Kaikalur Tq. | 200/- |
| 8. | M. Subba Rao | Tamarakollu, Kaikalur Tq. | 200/- |
| 9. | Ullumparati Sriramulu | Achanta Vemavaram, Narasapuram Tq , W.G. Dist. | 200/- |
| 10. | Tota Venkata Subba Rao | Landlord, Avakuru, Kaikalur Tq. | 200/- |
| 11. | J. Seshavataram | Proprietor, Medical Shop Pedatumidi, Kaikalor Tq. | 200/- |
| 12. | Maroju Venkateswara Rao | Goldsmith, Korukollu, Kaikalur Tq. | 200/- |
| 13. | Chinnamasetti Venkayya | Second Ward, D.O. 1/86 Korukollu, Daikalur Tq. | 200/- |
| 14. | Moturi Satyanarayana | Chigurukota (P.O.), Kaikalur Tq. | 200/- |
| 15. | Kodamnchilli Ramulu | Achanta Vemavaram, Narasapuram Tq., W.G. Dt. | 200/- |
| | | Total | Rs. 3,000/- |

శ్రీ పాండురంగారావు:- ప్రమాదకరమైన యాక్సిడెంటు జరిగినప్పుడు ఆబస్సు డ్రైవరుకు ఉద్యోగం యిచ్చిన మాట వాస్తవమేనా?

శ్రీ ఎమ్. లక్ష్మీనరసయ్య:- లేదు—సస్పెన్షన్‌లో ఉన్నాడనుకుంటాను—సబ్జెక్ట్ టు కరెక్షన్.

శ్రీ పాండురంగారావు:- లేదు. అతనికి వెంటనే ఉద్యోగం యిచ్చారు.

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:- ఐ విల్ ఫైండ్ ఔట్.

శ్రీ పాండురంగారావు:- చాలా ప్రమాదకరమైన యాక్సిడెంటు జరిగింది. ప్రతి నిత్యం ఆ రూటులో 9-10 ట్రిప్స్ ఆర్.టి.సి. వారు రన్ చేస్తున్నారు. అక్కడ మాన్డె గేటు లేదు. దానిని కట్టించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:- రైల్వే అథారిటీస్ చేయాలి. యాక్సిడెంటు ఐన తరువాత డిపార్టుమెంటునుంచి వ్రాసారు.

శ్రీ పాండురంగారావు:- 2-4-67 తేదీన జనరల్ మేనేజరు, సౌత్ సెంట్రల్ రైల్వేకు అక్కడ మాన్డెగేటు అవసరం అని రిప్రెజెంటేషను ఇచ్చాము. 28-5-68న గవర్నమెంటు దాని కాస్ట్ భరిస్తే కట్టడానికి రెడీగా వున్నామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- అది మీరు పరిశీలించి చేయవలసింది. తొందరగా చేయండి.

శ్రీ జి. లచ్చన్న:- డ్రైవరు సస్పెన్షనులో వున్నాడనుకుంటానని మంత్రిగారు అన్నారు. ఉద్యోగంలో వున్నారని గౌరవసభ్యులు చెప్పారు. ఉద్యోగంలో వుండడమే ఖాయమైతే అతనిపై ఏ చర్య తీసుకుంటారు?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:- డిపార్టుమెంటు ఇంక్వైరీ చేసారు. తప్పు లేకపోతే ఉద్యోగంలో పెట్టుకుంటారు.

శ్రీ జి. లచ్చన్న:- తప్పు లేకుండా కేసు నడుస్తుందా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:- అది పోలీసు కేసు.

శ్రీ బి. నిరంజనరావు:- లెవెల్ క్రాసింగ్స్ వద్ద మాన్డిగేట్సు విషయమై ఆందోళన వుంది. రాష్ట్రప్రభుత్వానికి బాధ్యత వుంది. కేంద్రంతో సంప్రదించి ఖర్చు విషయమై ఆలోచించి అన్నిచోట్ల వాటిని ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:- ఈ విషయం డిప్యూటీ ముఖ్యమంత్రిగారికి పాస్ ఆన్ చేస్తాను.

## Nationalisation of Bus Services

232—

*397 — Sarvasri Dhanenkula Narasimham and S Vemayya (Sarvepalli):- Will the hon. Minister for Transport be pleased to state:

(a) the districts in the state where bus services have been nationalised by the Government;

(b) whether there is any proposal to nationalise bus services in other districts;

(c) whether permission is being granted for operating private buses in the districts where bus services have been nationalised;

(d) the basis on which such permission is being granted;

(e) whether private individuals will be permitted to ply buses in competition with the R.T.C. buses in the districts where bus services have been nationlaised; and

(f) whether bus routes will be put to auction in the districts, where the routes were not nationalised?

Sri M.N. Lakshminarasaiah:-

(a) All districts of Telangana area, and the districts of Krishna, West Godavari and Guntur in Andhra area.

(b) Yes, Sir. Schemes have been pubeished to nationalise some routes in Ongole District. Some schemes relating to Kurnool district have been approved by the Government and some of them have been already taken over. Besides, the Corporation proposes to nationalise long distance routes connecting the important places in the State. Besides these there is at present no proposal to nationalise services in other districts.

(c) Yes, Sir Permission is being granted for operating private buses to the extent permissible, according to the conditions stipulated in the several schemes of APSRTC which differ from district to district and areas in the districts where bus service has been nationalised completely or partially. (By introducing long distance routes.

(d) Permission is being granted for operating private bus services on the nationalised bus routes on the basis of the provisions contained in the approved schemes;

(e) No, Sir. The private bus operators will not be permitted to ply in competition with the RTC buses. But the private operators will be permitted to ply buses along with RTC buses, provided, the approved schemes allow such operation.

(f) No, Sir.

श्री बदरी विशाल पित्ती :— करनूल में जो स्कीम थी उस पर अमल क्यों नहीं हुआ ।

డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య:- అధ్యక్షా. కొన్ని అన్సరులో చదివాను. కర్నూలులో 6 స్కీమ్సు ప్రొపోజలు పెట్టినారు. 2 స్కీమ్సు నడుస్తున్నాయి. 4 స్కీమ్సు నడుస్త లేవు.

श्री बदरी विशाल पित्ती :— मेरा सवाल यह था कि करनूल में चार रूट्स पर क्यों नहीं कर रहे हैं ।

డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య:- అధ్యక్షా, ఈ నాలుగు స్కీములు పెవ

రేటుగా చేయడానికి వీలులేదు. ఇవి యింటిగ్రేటెడ్ స్కీములు. వీటికి 13-14 బస్సులు కావలసి వున్నవి. ఆర్.టి.సీ.కి ఫైనాన్సు లేవు కనుక ప్రస్తుతం ఆపి పెట్టినారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- ఫండ్సు లేవన్నారు. 7 లక్షలు లాభం వచ్చిందన్నారు. మొదట 5 మైళ్ల రోడ్సు మాత్రమే ప్రయివేటువారికిస్తామని యిప్పుడు 15 మైళ్ల రోడ్సు కూడా ప్రయివేటువారికి యిస్తున్నారు. వారిని ఎన్‌కరేజి చేయడమే ప్రభుత్వం ఉద్దేశ్యమా?

డా. ఎం.ఎన్. లక్ష్మీనరసయ్య:- అటువంటిది ఏమీ లేదు. ప్రయివేటువారిని ఎన్‌కరేజి చేయడం అనేది ఏమీ లేదు, ఓవర్‌లాపింగ్ వుండి వుంటుంది. మూడు మైళ్లవి నాలుగు మైళ్లవి వుంటాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- 5 మైళ్లవరకు యిస్తామని మొదట అన్నారు. ఇప్పుడు 14 మైళ్లనుంచి 18 మైళ్లవరకు కూడా యిస్తున్నారు.

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:- సర్కంస్టెన్సెస్‌నుబట్టి వుంటుంది. ఎప్పుడో ఒకసారి చేయవలసి వుంటుంది. పాసెంజర్సు డిమాండునుబట్టి వుంటుంది.

శ్రీ సి. జంగారెడ్డి:- ఒకసారి ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు యిస్తూ పెద్ద పెద్ద రోడ్సును నేషనలైజు చేసి చిన్నవి యిస్తామన్నారు. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో చిన్న రోడ్సును ప్రయివేటువారికి యివ్వాలనే ఆలోచన వుందా?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:- తెలంగాణాలో ఫెయిర్ వెదర్ రోడ్సు ప్రయివేటువారే చేస్తున్నారు.

డా. టి. యస్. మూర్తి:- అధ్యక్షా, ప్రయివేటువారికి బస్సులను యిచ్చేటందుకు వీలుగా రోడ్లను అటుప్రక్క సగం యిటుప్రక్క సగం వేసి మధ్యలో అరమైలు వేయకుండా వుంచటంవల్ల ప్రయివేటువారికి బస్సులను యిస్తున్నారు కనుక రోడ్లు పూర్తిగా వేయాలని జిల్లాపరిషత్తులకు ఆదేశం యిస్తారా?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:- అటువంటిది ఏమీ లేదు. రోడ్లు వేయడం మా బాధ్యత కాదు. బస్సులు వేయడం మాత్రమే మా బాధ్యత.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యసెట్టి:- కర్నూలులో నాలుగు స్కీములు ప్రయివేటు వారికి యివ్వడానికి కన్సిడరు చేస్తారా?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:- ఇప్పుడు ప్రయివేటు బస్సులు నడుస్తూనే వున్నాయి.

శ్రీ కె. మునుస్వామి:- అధ్యక్షా, బస్సు రూట్సు యివ్వడంలో ఒక్కొక్క డిస్ట్రిక్టుకి ఒక్కొక్క విధానం వుందని చెప్పారు. గతంలో బస్సు రన్ చేసినారా అని ఒక క్లాజ్ వుంది. దానిని తీసివేస్తే ఎక్కువమంది బెనిఫిట్ కావడానికి అవకాశం వుంటుంది. ఆ విధముగా చేస్తారా?

Dr. M.N. Lakshminarasaiah:- I cannot commit anything.

డా. టి.వి .ఎస్. చలపతిరావు:- ఆర్.టి.సి.కి ఫైనాన్సెస్ లేవని తెలివిచ్చారు. దేశంలో చాలా స్టేట్సు లాటరీలు నడుపుతున్నారు. ప్రతి స్టేటు లాటరీ టిక్కెట్లు కొన డానికి ఆర్.టి.సి.కి సలహా యిచ్చే ఆలోచన వుందా?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:- అటువంటి ఆలోచన లేదు.

శ్రీ వి. రామారావు:- వేలం వేసే ఆలోచన వున్నదా?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:- కల్లు దుకాణం, సారా దుకాణం కావు బస్సు రూట్సు వేలం వేయడానికి.

श्री बदरी विशाल पित्ती :— मंत्री महोदय ने जवाब नहीं दिया करनूल के बारे में पैसा नहीं है इद लिए नहीं किये हैं। यह उत्तर सही नहीं है, ग़लत है। मैं चाहूंगा कि मंत्री महोदय जो फाइल में लिख करआया है वही पढ दिए हैं क्या वह इस की जांच करेंगे।

Dr. M.N. Lakshminarasaiah:- What I said is correct.

శ్రీ సి. జంగారెడ్డి:- కల్లు దుకాణాలు కావు వేలం వేయడానికి అన్నారు. కల్లు దుకాణాలంత చీప్‌గా టీవున్నవా దవారి కడుపు కొట్టడానికి?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:- అటువంటిది ఏమీ లేదు. ఆ సాంప్రదాయం అక్కడ వుంది. ఈ సాంప్రదాయం ఇక్కడ వుంది.

## Entrance to the Mohommedans into the Sanctum Sanctorium of Lord Venkateswara on Tirumalai Hills

233—

*722 Q.—Sri Agarla Easwara Reddi:- Will the hon. Minister for Endowments be pleased to state:

(a) whether Mohammadans are prohibited from entering into the Sanctum Sanctorium of Lord Venkateswara on Tirumalai Hills in Chittoor District;

(b) if so, the reasons therefor; and

(c) the number of Mohammadan employees working at present in the T.T.D. Institutions i.e., T.T.D. Colleges, Transport Department of T.T.D. and the Huzur Officers etc.?

శ్రీ ఆర్. రామలింగరాజు (దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు):-

ఎ. అవునండి.

బి. బహుశః దేవాలయ మర్యాదను ఆధారం చేసుకొని యిటువంటి ఆచార వ్యవహారాలు చాలాకాలం నుంచి అమలులో వుండి వుంటాయి. వైఖానస సూత్రా లను అనుసరించి దేవాలయ ఆచార వ్యవహారాలు జరుగుతూ వుంటాయి.

| | |
|---|---|
| సి. కళాశాలలో | 11 మంది |
| రవాణాలో | 19 మంది |

హుజూరు ఆఫీసులో 1రు
ఇతర కార్యాలయాలలో 3 మంది

మొత్తం 34 మంది

శ్రీ అగరాల ఈశ్వరరెడ్డి:- దైవకార్యకలాపాలు లేనిచోట ఎక్కువమంది మహమ్మదీయులను వేసుకోవచ్చు ననుకుంటాను. మనది సెక్యులర్ స్టేట్ కాబట్టి, హుజూర్ ఆఫీసులో, కాలేజీ రవాణాలలో మరింత హెచ్చుగా మహమ్మదీయులను వేసుకొనడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ ఆర్. రామలింగరాజు:- అది తీసుకుంటూనే వున్నారు. తీసుకోవడంవల్లనే యింతమంది వ్యక్తులను తీసుకోవడం జరిగింది. వారిని అనుకూలమైనవాటికి టెక్నిషియన్సుగా గాని అలాంటివారిని తీసుకొనడానికి అభ్యంతరం లేదు.

శ్రీ జి. లచ్చన్న:- క్రిష్టియన్సుకుకూడా గర్భగుడిలో ప్రవేశించకుండా నిషేధం వున్నదా?

శ్రీ ఆర్. రామలింగరాజు:- అందరి అన్యమతస్థులకు, పాశ్చాత్యులకు అందరికీ కూడా నిషేధం వుంది.

శ్రీ కె. గోవిందరావు:- పూర్వాచార సాంప్రదాయంలో నిషేధం అయి వుండవచ్చు. కాని ప్రస్తుతం మనం సెక్యులర్ రాజ్యాంగంలో వున్నాం కాబట్టి ఎవరైనా ముస్లిము గాని క్రిష్టియన్సు గాని వారి అభిప్రాయం మార్చుకుంటే నిషేధించవలసిన అవసరం ఏముంది?

శ్రీ ఆర్. రామలింగరాజు:- వారి అభిప్రాయం మార్చుకుంటేగాని, హిందూ మతం మీద విశ్వాసం చూపిస్తేనేగాని వెళ్లడానికి వీలులేదు.

శ్రీ కె. గోవిందరావు:- విశ్వాసం వుందో లేదో ఎవరితో చెప్పాలి.

శ్రీ ఆర్. రామలింగరాజు:- వారు దేవాలయాధికారులకు అర్జీ చేసుకోవాలి.

శ్రీ జి. లచ్చన్న:- శ్రీ వేంకటేశ్వరస్వామివారి దర్శనంచేస్తే వారిలో మార్పు వస్తుందేమో ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఆర్. రామలింగరాజు:- వెళ్లడానికి అభ్యంతరం లేదు. దగ్గర వుండి చూడడానికి కొన్ని కండిషన్సు వున్నాయి. హైందవేతరులు, పాశ్చాత్యులు అయినప్పటికీకూడా ఈ మతం వల్ల విశ్వాసం వుందని, ఆచారాలపట్ల విశ్వాసం వుందని చెప్పి వచ్చేడు ప్రిన్స్ ఆఫ్ ఎడింబర్గ్ ప్రాకారంలో సంతకం చేసినప్పుడు తప్పకుండా ఎలా చేస్తారు.

శ్రీ కె. మునుస్వామి:- శ్రీ వేంకటేశ్వరస్వామివారి రెండవ భార్య మహమ్మదీయురాలు. ఆమె విగ్రహం కూడా వుంది. అటువంటప్పుడు మహమ్మదీయులకు శ్రీవారిని దర్శించడానికి ఎందుకు అవకాశం ఇవ్వలేదు?

శ్రీ ఆర్, రామలింగరాజు:- ఆ ఆచార వ్యవహారాలు మొదటినుంచి కూడా అక్కడ లేవు.

### Allowing of non-Hindus into Tirumalai temple

234—

*1883 Q.—Sri Agarala Eswara Reddy:- Will the hon. Minister for Endowments be pleased to state:

(a) whether a policy is evolved by the Board of Trustees fo the T.T.D. in the matter of allowing non-Hindus into Tirumalai temple including foreigners; and

(b) if so, the details of the same?

The Minister for Endowments (Sri Ramalinga Raju):-

(a) & (b): Yes, Sir. The Board of Trustees has decided to follow a policy, details of which are placed on the Tab'e of the House, separately.

Paper placed on the table of the House; vide answerto the L.A.Q. No. 1883 (starred), S. No. 234.

The non-Hindus (foreigners, Christians, Muslims. etc.) are permitted to go up to the Tirumala Hills for sight seeing study, or official duty subject to the following conditions and restrictions:—

(1) They should not ordinarily stay on the Hills for more than three days.

(2) They are not entitled to enter the Temple or to bathe in or use the waters of the Sacred Swamy Pushkarini (Temple tank);

(3) While at Tirumala, they should conform to the custom and usage observed on the Hills.

Thus non-Hindus are permitted to go to Tirumala on condition that they should not commit anything which would tend to derogate the sanctity of Tirumala Hills.

With regard to the allowing of non-Hindus (foreigners, Christians, Muslims. etc.) into Sri Venkateswara Swam vari Temple at Tirumala, the following policy has been decided to follow by the Trust Board

If a non-Hindu desires to enter into the Temple, he would be required to contact the Temple Officer or the Peishkar of the Temple on the Hills and on his giving a written undertaking to abide by the following terms and conditions, he would be permitted to enter the Temple through one of the Tirumala Tirupathi Devasthanam's Officers present on the spot.

(i) He professes faith in Hindu Religion,

(ii) honours Hindu Religious customs and usage.

Such persons are sent into the Temple with a Temple staff member accompanying and to guide him.

శ్రీ ఆర్. రామలింగరాజు (దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు):-

(ఎ అండ్ బి):- అవునండి. ధర్మకర్తల మండలి కార్యవిధానం గురించి ఏ నిర్ణయాలు తీసుకున్నారో ఆ వివరములు సభాసమక్షమున ఉంచబడినవి.

శ్రీ అగరాల ఈశ్వరరెడ్డి:- మాకు యిచ్చిన ప్రొఫార్మాలో యితర రిలిజియన్ ప్రొఫెస్ చేసినవారైనా ఫారినర్సు అయినా మన రిలిజియన్ పట్ల ఆసక్తి వుంటే వెళ్లవచ్చునని చెప్పారు. ఆసక్తి వుందని ఎట్లా తెలుసుకుంటారు?

శ్రీ ఆర్. రామలింగరాజు:- ప్రిస్క్రైబ్డ్ ఫారంలో సంతకం చేయడమే విశ్వాసము వున్నట్లు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- ఇది చాలా అసందర్భముగా వుంది. వేంకటేశ్వర దేవాలయములోకి రష్యన్లు వెళ్లారు. ఇంగ్లీషువారు వెళ్లారు. వారంతా మతము మార్చుకొన్నారా?

శ్రీ ఆర్. రామలింగరాజు:- వారికి మతము పట్ల, ఆచార వ్యవహారాల పట్ల విశ్వాసము వున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- ఒక మతము పట్ల విశ్వాసము వుంది అంటే రెండవ మతము మీద విశ్వాసము లేనట్లే అవుతుంది. ఇంకొక మతమును ద్వేషించినట్లే అవుతుంది.

శ్రీ ఎ. మాధవరావు:- ఆగమ శాస్త్రాల ప్రకారము పోయేదానికి వీలులేకపోతే అది దేవాలయము అవుతుందా?

శ్రీ ఆర్. రామలింగరాజు:- ఆగమ శాస్త్రాలు తెలిసినవారు నిర్ణయించిన అభిప్రాయ ప్రకారమే పంపిస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- ఈమతాన్ని విశ్వసిస్తున్నాము అని డిక్లరేషన్ యిస్తే పెర్మిషన్ యిస్తాము అంటున్నారు. అది చాలా ఆశ్చర్యముగా వుంది. He professes faith in Hindu Religion అని వ్రాసి యిచ్చినవారిని పంపిస్తున్నాము అంటున్నారు. రష్యన్లను పంపించారు. ఇక్కడ చర్చ కూడ జరిగింది.

శ్రీ ఆర్. రామలింగరాజు:- వారు అట్లాగే వ్రాసియిచ్చారు. వచ్చిన వారందరు అట్లాగే వ్రాసి యిచ్చారు. బొట్టు కూడ పెట్టుకొని వెళ్లారు.

శ్రీ జి. శివయ్య:- హిందువులుగా వున్నవారు పోవాల అంటే మా పేరెంట్స్ హిందువులు. కాని నాకు దేవుని పైన విశ్వాసము లేదు. నాకు ప్రవేశము వుంది. మతము కాదు అన్నంత మాత్రాన ప్రవేశము లేదనడము న్యాయమా?

శ్రీ ఆర్. రామలింగరాజు:- న్యాయాన్యాయాలు తరువాత పరిశీలన చేస్తాము.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు:- మంత్రిగారు టేబుల్‌పైన పెట్టిన పాలసీ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు ఏ సంవత్సరములో చేశారు? వారు ఆ నిర్ణయము చేసే ముందు టెంపుల్ రెలిజియస్ అడ్వైజరీ బోర్డును సంప్రదించి చేశారా?

శ్రీ ఆర్. రామలింగరాజు:- ఇది చిరకాలముగా వస్తున్న సంప్రదాయం. రిలి జియస్ అడ్వైజరీ బోర్డు 3 సంవత్సరముల క్రితమే వచ్చినది.

శ్రీ టి.వి.ఎస్. చలపతిరావు:- చిరకాలము అనేది కరెక్ట్ కాదు. రాంగ్ ఇన్ఫ ర్మేషన్.

### Special funds for N.S. Project right canal

235—

*622 Q—Sri R. Mahananda:- Will the hon. Minister for Irrigation be pleased to state:

(a) whether there is any representation to the Chief Minister by the M. L. A.. Darsi and others on 18-12-'70 about allotment of special funds for execution of Nagarjuna Sagar Right Canal works;

(b) if so, the contents of the memorandum; and

(c) the action taken by the Government?

The Minister for Irrigation (Sri S. Siddha Reddy):-

(a) Yes, Sir.

(b) and (c). It was represented, among others, that large numbers of Nagarjunasagar Right Canal works should be taken up and the assurance given for supplying water to Darsi Taluk by 197 implemented. But on account of heavy damages due to cyclone during the year 1969, the inadequacy of the allotment of funds during 1969–70 and 1970–71 to meet the construction needs and also the rising cost of the Project it is not now possible to adhere to the original programme of supplying water to the ayacut in Darsi taluk by 1972–73.

అదేవిధంగా, పబ్లిక్ ఎక్కౌంట్సు రెసిట్ ఇంక్లూడింగ్ రెమిటెన్సెస్ చూపించవలసియున్నది. వోట్ ఆన్ అకౌంటులో యీ ఫిగర్సు చూపించలేదు. ఆ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం జరిగింది. ప్రభుత్వం సవరించి. యీ బడ్జెటులో నయినా ఆ విధంగా చూపిస్తుందేమోనని ఆశించడం జరిగింది. కాని. యీ సారి కూడా వారు ఆ విధంగా చూపించలేదు. కాని తెలంగాణా ఎక్కౌంట్సు. రెసిప్ట్సులో తక్కువ చూపించడం, ఎక్స్‌పెండిచర్ ఎక్కువ చూపించడం. యీవిధంగా తెలంగాణా రెవిన్యూ సర్‌ప్లసెస్ లేవని ప్రపంచానికి చూపించే ఉద్దేశ్యంతో యీ బడ్జెటు రూపొందించబడిందని నేను ప్రభుత్వాన్ని నిందిస్తున్నాను. కాని నేను నిరాధారంగా మాత్రం నిందించడంలేదని మనవి చేస్తున్నాను. దానికి సరియైన ఆధారాలు వున్నాయి. మేము ఓట్ ఆన్ అక్కౌంటు స్క్రూటినైజ్ చేసేటప్పుడు. ఎన్నో ఐటమ్స్, ఎన్నో విషయాలలో. మా దగ్గరకువచ్చిన ఆఫీసర్సుకు మేము పాయింటవుట్ చేసిన పటవలు ఎన్నో వున్నాయి. అందులో కొన్ని ముఖ్యమయిన ఐటమ్స్. మీ దృష్టికి తీసుక వస్తాను, అందులో ఎక్స్‌పెండిచర్ ఆన్ డెట్ సర్వీసెస్ అనే ఒక ముఖ్యమైన ఐటమ్ వున్నది. యాన్యువల్ ఫినాన్షియల్ స్టేట్‌మెంట్ వ్యాల్యూమ్-1. పేజ్ 40-41 లో చూపించబడింది. డెట్ సర్వీసెస్ టోటల్ 47,71,56,000 రు. లు అని చూపించబడింది. ఇందులో తెలంగాణా వాటా రు. 20,71,04,000. ఆంధ్ర వాటా—

రు. 26,99,92,000 లు ఇవతల చూస్తే ఆల్‌మోస్ట్ 45-50 పర్సెంటే డెట్ సర్వీసెస్ ఎస్టిమేట్స్‌లో చూపించబడింది. దిసీక్ ఇన్ పీజన్ అండ్ నాట్ ఔటాఫ్ సీజన్. కాని, ముఖ్యమంత్రిగారు, యితర మంత్రులు ఏమిటంటూరంటే భార్గవ రిపోర్టును అంగీకరించాము, ఆ ప్రిన్సిపల్ ప్రకారంగా, ఆ పద్ధతి ప్రకారంగానే మేము చేస్తున్నామని వారు చెప్పటం జరుగుతుంది. కాని 59 ప్రిన్సిపిల్ ప్రకారంగా, దేనినయితే భార్గవాగారు అంగీకరించారో - కాపిటల్ ఔట్‌లె పై యీ డెట్ సర్వీసెస్ వుండాలనేది - కాపిటల్ ఔట్‌లె, తెలంగాణాది కాక, యీ ప్రపోర్షన రాలేదు. తెలంగాణాకు 18 కోట్లకు వస్తుంది. 32 కోట్లు ఆంధ్రకు వస్తుంది. ఈ నిష్పత్తి పై వేయవలసిన అవసరం వుంది. కాని నాలుగు కోట్లు అదనంగా తెలంగాణా వాటాపై పడింది యీ ఎక్స్‌పెండిచర్‌లో. అదే విధంగా, రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌లో రెవిన్యు రెసిట్స్ ఆర్ బేస్డ్ ఆన పీవియస్ యాక్చువల్స్ సామాన్యంగా పీవియస్ యాక్చువల్స్ చూసి, ఏవిధంగా రెవిన్యు ఇంక్రీజ్ వున్నదో చూసి, ఎస్టిమేట్సు వెయ్యాలి. కాని, అది తక్కువ చూపించారు. అదే విధంగా ఎక్సయిజులో కూడా చూపించడం జరిగింది. ఈ విషయాలన్నీ మీ దృష్టికి నేను ఇప్పుడు యెందుకు తీసుకవస్తున్నానంటే 1968 - 69 తదుపరి నుండి యీ ప్రభుత్వం దురుదేశ్య పూర్వకంగా, బుద్ధి పూర్వకంగా, తెలంగాణా ఆదాయాన్ని తక్కువగా చూపించాలనీ ప్రయత్నం చేస్తున్నదని చెప్పడంలో సందేహమేమీ లేదు. ఇంతకుముందు ఉద్దేశపూర్వకంగా చేసారని నేను అనడం లేదు. అంతకుముందు పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్సు ఈ విషయాలలో జరిగిందని నేను అనుకోడం లేదు. మిగతా అవకతవకలు జరిగివుండవచ్చును. రివెన్యూ సర్‌ప్లసెస్ ఏమి లేవని కేవలం 55 లక్షలు మాత్రమే ఉన్నవని ఆంధ్ర ప్రాంతానికి 13 కోట్లు సర్‌ప్లస్ ఉందని చూపించడానికి ఈ విధంగా చేసినారని అనడంలో సందేహం లేదు. స్పెషల్ డెవలప్‌మెంటు ఫండు నుంచి రీజినల్ కమిటి ద్వారా గత సంవత్సరం 9 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. ఈ సంవత్సరం 3.50 కోట్లు పెట్టారు. ఇది కరెంటు ఇయర్ ఆదాయం నుంచి రావడం లేదు. ఇది సర్‌ప్లస్ ఫండు. దీనిని ఇందులో ఇంక్లూడ్ చేయడానికి వీలులేదు. ఇది ఒక బాంకు అనుకోండి. భార్గవా కమిటి రిపోర్టు ప్రకారం ఒప్పుకున్నదయినా ఆలెక్క ప్రకారమే తీసుకున్నా ఆ మొద్దనుండి ఖర్చు చేసేది ఇందులో ఇంక్లూడ్ చెయబడింది. యీ మొత్తాన్ని డెట్ సర్వీసెస్ క్రింద నాలుగు కోట్ల మొత్తాన్ని లాంగ్ రివిన్యూకు సంబంధించినది. 150 లక్షలు ఇవన్నీ కలిపితే 9 కోట్లు 68 లక్షల వరకు రివెన్యూ సర్‌ప్లసెస్ తగ్గించి చూపించారని చెప్పడంలో సందేహం లేదు. ఇవన్నీ ఎస్టిమేట్సు అనుకోండి. ఐనా అవి కూడా ఎప్రాక్సిమేట్‌గా ఉంటాయి. ఆ విధంగా చూచినప్పుడు ఆంధ్ర ఎకౌంటుకు చూపించిన 13 కోట్ల రూపాయిలు నాలుగైదు కోట్లకు తగ్గుతుందని అనటంలో సందేహం లేదని మనవి చేస్తున్నాను. తెలంగాణా స్పెషల్ డెవలప్‌మెంటు ఫండ్ అన్న పేరే మిస్‌లీడింగ్‌గాను మిస్‌నోమర్‌గాను ఉంది. అది స్పెషల్ డెవలప్‌మెంటు ఫండు కాదు, సర్‌ప్లస్ ఫండు. తెలంగాణా ఆదాయం నుంచి ఖర్చుగాని దబ్బు కాని స్పెషల్ డెవలప్‌మెంటుకు ఇచ్చినది మాత్రం కాదు. ఆర్థిక మంత్రిగారు ఇకముందు నుంచి ఐనా తెలంగాణా స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండు అనకుండా తెలంగాణా సర్‌ప్లసెస్ ఫండు అనాలి. ఈ విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని

ఇకముందయినా ప్రెశిడెన్షియల్ ఆర్డరు ప్రకారం బడ్జెటులో ఐటెములను తెలంగాణాకు వేరుగాను రెస్టఆఫ్ ది స్టేటుకు వేరుగాను చూపించవలసి ఉంది. తెలంగాణా, ఆంధ్ర అని కాకుండా తెలంగాణా, రెస్ట్ ఆఫ్ ది స్టేట్ అని చూపించాలి. మంత్రిగారు తమ ఉపన్యాసంలో చాలా విషయాలు చెప్పారు:

People have reaffirmed, in a larger mea sure than in the past their faith in socialism through the decisive verdict given by them in the elections to the parliament.

Basically, the efforts of the Government have been directed towards the achievement of a rapid rate of growth in which primary of importance is accorded to those sections of the society which are farthest removed from the national minimum relating to the baaic needs. అన్నారు.

వెనుకబడిన వర్గాలకు గిరిజనులకు హరిజనులకు ఏవో చేయబోతున్నామని చెప్పారు. నేను మొదటనే మనవి చేసినట్లు మన సమాజం బాగుపడాలన్నా మన దేశములో కుల మత తత్వాలు పోవాలన్నా పీసమీల్‌గా అక్కడ కొన్ని ఇక్కడ కొన్ని చేయడంవల్ల ఏవో కొన్ని ఇండ్లు కట్టించినంత మాత్రంచేత అభివృద్ధికాదు. ఎంతవరకు ఎకనమిక్ స్టేటస్‌ను రాడికల్‌గా పెంచామో, ఎంతవరకు ఎక్స్‌ప్లాయిటర్స్‌గా ఉన్న భూస్వాములు, పెట్టుబడిదారుల భూమికి సీలింగ్ ఏర్పాటు చేయడం, అర్బన్ సీలింగ్స్ కూడా ఏర్పాటు చేయడం జరుగదో అంతవరకు వారి సోషియో ఏకనమిక్ స్టేటసు పెరుగదు. అప్పుడుకాని వెనుకబడిన వారికి గిరిజన, హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని అన్నప్పటికి అంతా మధ్య దళారీల జేబులోనికి పోతుంది. ప్రభుత్వానికి మంచి ఉద్దేశమే ఉండవచ్చును. దీనికి తగినట్లుగా మెషినరీ తయారు చేసి ఈ ప్రయోజనాలు వారికి అందేట్లు చేసిన నాడే ఏమైనా వారికి లాభం కలుగుతుంది. బడ్జెటులో ప్రతిసంవత్సరం ఇండ్ల స్థలాలకు స్కాలర్‌షిప్పులను చూస్తూనే ఉన్నాము. అవన్నీ లాప్స్ ఐపోతున్నాయి. ఖర్చుకావడంలేదు. వారు తమంత తామే సౌకర్యాలు ఉపయోగించుకొనే స్థితిలో లేరు. తక్కావీ లోన్సుకు ఆయిల్ ఇంజన్స్ లోన్సుకు అవసరాన్ని మించి ఎక్కువ ఖర్చు కావడం జరుగుతోంది. రాడికలు చేంజ్ మన థింకింగులో రావాలి. ఎడ్మినిస్ట్రేషనును రెస్పాన్సివ్ చేస్తాము అన్నారు. ఏమి చేస్తారు ? ఈ మధ్య వరంగల్లు కలెక్టరు గిరిజనులు, హరిజనులు అభివృద్ధి గురించి చాలా శ్రద్ధాసక్తులతో పనిచేసారు. ఒక రెవల్యూషనరీ ఎట్‌మాస్ఫియర్ అక్కడ ఏర్పడింది. సామాన్య ప్రజానీకంలో ఆయన మేలు చేస్తాడనే సద్భావం ఏర్పడింది. ఆయనకు ఇమిడియట్‌గా పెత్తనదారులతో క్లాష్ వచ్చింది. ఆయనను సెలవులోనికి పంపారు. తరువాత ట్రాన్స్‌ఫర్ చేసారు. ఏ ప్రభుత్వోద్యోగి ఐనా కొంత ఇనిషియేటివ్ తీసుకొని ప్రభుత్వ పాలసీని ఇంప్లిమెంట్ చేయాలని చూపితే అక్కడ ఉండే వెస్టెడ్ ఇంటరెస్టులతో క్లాష్ రావడంతో వారు ట్రాన్స్‌ఫర్ అవుతున్నారు. ఉద్యోగులకు ఎక్కడ ఉత్సాహం ఉంటుంది?

పేముక్లీన్ అండ్ ఎఫిషియంట్ అడ్మినిస్ట్రేషను చేసామని చెప్పుకుంటున్నారు. చీటికిమాటికి యింటర్‌ఫియర్ చేయడంవల్ల మంచిగా పనిచేసే ఆఫీసరుకు రక్షణలేకుండాపోతూంటె ఈ దేశం ఏవిధంగా బాగుపడుతుంది. వెనుక బడిన తరగతులను ఏవిధముగా అభివృద్ధి చేస్తాం. హరిజనులను గిరిజనులను ఏ విధముగా ముందుకు తీసుకుని వెళతాం అర్థం కాకుండా ఉంది. అల్లరి జరిగితే కొంచెం కండ్లు తెరుస్తాం. శ్రీకాకుళం, వరంగల్లు, ఖమ్మం జిల్లాలలో నక్సలైటు ఉద్యమం ప్రారంభం అయిన తరువాత అక్కడివారికి డబ్బు ఎక్కువ కేటాయించాలని, ఎక్కువస్కీములు యివ్వాలని ప్రారంభం చేస్తున్నాం. స్వరాజ్యం వచ్చి యిన్ని సంవత్సరాలు అయినది. ఇన్ని సంవత్సరాలనుంచి ఎప్పుడూ కూడా ఈ ప్రాంతంలో మనుష్యులున్నారు, వెనుకబడిన వారు ఉన్నారు, తరతరాలనుంచి వెనుకబడిన వారున్నారు. పీడించబడిన వారున్నారు. వారిని అభివృద్ధి చేయడానికి ప్రణాళిక వేసుకుంటే యిప్పటికి వారు సమాజంలో ముందుకు పోయి ఉండేవారు. వారి సోషియో ఎకనామిక్ స్టాటస్ పెంచి ఉంటే ఈ గందరగోళం వచ్చి ఉండేది కాదు. ఎప్పుడైతే అల్లరి జరిగిందో ఆ తరువాత సంవత్సరం ప్రొవిజను హెచ్చు చేస్తున్నారు. తరువాత సంవత్సరం నిద్రపోవడం జరుగుతున్నది. మళ్లా అల్లరి ప్రారంభం అయితే మళ్లా మేలుకొంటున్నారు. అలా కాకుండా ఒక డెఫినిట్ అయిన ఆశయాలను పెట్టుకొని వాటిని సాధించడానకి మనం ఏ సాధనాలు ఉపయోగించాలో ఆలోచించే స్టేట్స్‌మన్‌షిప్ మనకు లేదు. మనం అస్తమానం ఆలోచించేది ఏమిటంటే మంత్రిపదవి ఊడిపోకుండా ఎట్లా ఉంచుకోవడం నేదేఆలోచనతప్ప మరేమీలేదు. నిజంగా స్టేట్సుమన్‌షిప్ ఉంటేనాపీరియడ్‌లో నేను మంత్రిగా ఉన్నప్పుడు నా డిపార్టుమెంటులో ఈ విధముగా ఎఫిషియంట్‌గా ప్రజానీకానికి ఉపయోగపడేటట్టు చేసి తీరుతానని ఆశయం పెట్టుకొని రాడికలి మెజర్సును అమలు పరచాలి. యిమ్మీడియేట్ రిజల్ట్సు రావు. క్విక్ రిజల్ట్సు కోసం చూసుకుంటే దేశాన్ని కల్లోలపరుస్తామనడంలో సందేహం లేదు. ఎవరైతే హెడ్ ఆఫ్ ఎఫెయిర్స్‌లో ఉంటారో వారు యిన్‌స్పయిర్ చేసేవారు కావాలి. ఇన్‌స్పయిరింగ్ లీడర్‌షిప్, క్యారెక్టరుగల లీడర్‌షిప్ ఉంటే సబార్డినేట్సుకు భయం బాధ్యత ఉటుంది. చెప్పిన మాటలను అమలులో పెట్టడానికి ఉద్యోగులుముందుకువస్తారు. ఇవ్వాళపేపరులో చూశాము. జపాను డిఫెన్సు మినిస్టరు రాజీనామా చేశాడు. ఎందువల్ల? అక్కడ ఒక టెయినరు ప్లేనుకి సివిల్ ఎయిర్ క్రాఫ్టతో ఢీకొనడం 160 మంది చనిపోవడం. ఆ యాక్సిడెంటుకు తానే రిస్పాన్సిబులు, నా మినిస్ట్రిలో ఈయాక్సిడెంటు జరిగింది అని హి హేజ్ నాట్ ఓన్లీ రిజైండు, మృత దేహాలున్న ప్రాంతాలను గాలింపు చేసే టీములో పాల్గొన్నాడు. వారి బంధువుల యింట్లకు పోయి క్షమాపణ చెప్పు కొన్నాడట. అటువంటి దేశంలో ప్రజాస్వామ్యం ఉంటుంది. డెమాక్రసీ పేరు మనమూ చెప్పుకుంటాము. అధ్యక్షా. మన రాష్ట్రంలో ఎన్ని స్కాండల్సు గురించి ఈ సభావేదికనుంచి తమ దృష్టికి గౌరవ సభ్యులు తీసుకవచ్చారు. ఫెర్టిలైజర్ స్కాండల్. ఖాదీర్టుటో స్కాండల్, హరిప్రసాద్ స్కాండల్, టీడీ లీవ్స్ స్కాండల్స్ ఫారెస్టు స్కాండల్స్. నంబర్ ఆఫ్ కేసెస్ హైకోర్టుకు వెళ్ళగా స్ట్రిక్చర్సు పాసు

చేసినవి ఉన్నాయి. రైసుకు పర్మిట్సు స్కాండలు, ఆల్కహాలుస్కాండలు. యిన్ని స్కాండల్సు ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినప్పటికి హైకోర్టు సీరియస్ స్ట్రిక్చర్సు పాసు చేసినా గాని స్ట్రిక్చర్సు పాసు చేయండి ఏమయినా చేయండి. బయటికి పోతే బజారులో ఉంచండి. చెప్పులు తీసుకుని కొట్టండి. రాళ్ళు కొట్టండి. ఏమయినప్పటికీ జడా మోటరు ఉంటే చాలు అనుకునే మంత్రులు ఈ దేశంలో ఉన్నప్పుడు దేశం ఏ విధముగా బాగుపడుతుంది. ఎవరికొఱకు ఈ ప్రజాస్వామం? ప్రజాస్వామ్యంలో హయ్యరు స్టాండర్డ్సు నెలకొల్పవలసిన అవసరం ఈ నాడు ఎంతయినా ఉంది. కరప్షను పైనుంచి క్రిందికి వస్తున్నది కాని క్రిందినుంచి పైకి వెళ్ళడం లేదు. ఎవరైనా ఒక హాస్టలు సూపరింటెండెంటు ఆనెస్టుగా ఉంటే ఆ హాస్టలులో యింప్రూవ్‌మెంటు కనిపిస్తుంది. కలెక్టరు మంచివాడు అయితే దాని యింపాక్టు కనిపిస్తుంది. కాని దురదృష్ట వశాత్తు 29 మంత్రులున్నారు. అందులో స్కాండలు లేని మంత్రులు ఎంతమంది ఉన్నారని వెతకవలసి వస్తున్నది. అటువంటప్పుడు క్లీన్ అడ్మినిస్ట్రేషన్ యిస్తాము వెనుకబడిన తరగతులను ఉద్ధరిస్తాం అని చెప్పినా లాభం ఏమిటి? దాని ఫలితాలు ఏమవుతాయి. ఇప్పటికైనా ఎన్నికలు దగ్గరకు వస్తున్నవి కాబట్టి ఆలోచించండి. ఎలక్టర్సును ఫేసుచేయవలసి వస్తుంది. మొత్తం సమాజాన్ని మన స్వార్థం కొఱకు వినియోగించడం కాదు. మనం పనిచేయ వలసినది మన స్వార్థం కొఱకు కాదు. చరిత్రగురించి భయపడవలసి ఉంటుంది. ఇవ్వాళ రేపు ఎప్పటికప్పుడు బాగా ఆలోచించాలి. దేశాన్ని కొల్లగొడతాం అని అనుకో కూడదు. ఇప్పటికైనా స్కాండల్సుకు గురియైనవారు రాజీనామా చేయాలి. హైకోర్టు స్ట్రిక్చర్సుకు గురియైనవారు రాజీనామా చేయాలి. ఠాగూర్ హరిప్రసాద్ స్కాండల్‌కు సంబంధం ఉందన్న విద్యామంత్రి గారు రాజీనామా చేయాలి. నాటక అకాడమీ రాఫెల్ టిక్కెట్సు తీసుకున్నారని సిద్దారెడ్డిగారిమీద కోర్టులో దావా వేసినారు. దావా వేయడంతో రాజీనామాలు పెట్టి తమ దోషం లేదు తప్పు ఏమీ చేయలేదు అని నిరూపణ చేస్తే ప్రజలు యింకా ఎక్కువ మెజారిటీతో ఎన్నుకుంటారు. అటువంటి సాంప్రదాయాలు నెలకొల్పవలసిన అవసరం ఈ దేశంలో ఎంతయినా ఉంది. ఈ సంప్రదాయాలు నెలకొల్పబడకపోతే ఎన్ని లక్షలు ఖర్చు పెట్టినా ఉద్ధరిస్తామని చెప్పినా కాని అవన్నీ మధ్య దళారుల జేబులలోకిపోతాయి కాని అసలు వారికి దొరకకుండా పోతుంది అని మంత్రివర్గానికి మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు గవర్నరు ప్రసంగానికి జవాబు చెబుతూ చాలా అంకెల గారడీ చూపించారు. పర్సంటేజినిబట్టి తెలంగాణాకు ఎక్కువ ఖర్చు అయినదని చూపించారు. యదార్థముగా చూస్తే స్పెషల్ డెవలప్మెంటుగాని యితర స్కీమ్సుగాని గవర్నమెంటు లోను రూపంగా గవర్నమెంటు అక్కౌంటునుంచి ఎలక్ట్రిసిటీ బోర్డుకు ట్రాన్సుఫర్ చేశారు. అధ్యక్షా. ఈ సందర్భంలో ఎలక్ట్రిసిటీ బోర్డు క్రింద డిపార్టుమెంటు ఏమీ ఖర్చు పెడుతుందో లేదోగాని తెలంగాణా సర్‌ప్లస్ ఫండ్సునుంచి ప్రతి సంవత్సరం బోర్డుకు కొంత డబ్బు యివ్వడం జరుగుతున్నది. 69-70 లో 438 లక్షల రూపాయలు యిచ్చారు. అందునుంచి అవ్ టు ది ఎండ్ ఆవ్ మార్చి 71 వరకు 52 లక్షల రూపాయలు ఖర్చు పెట్టలేదు. 70-71 లో 3 కోట్ల

రూపాయలు యిచ్చారు. అందులో కేవలం 109 ఖర్చు పెట్టలేదు. ఈ విధముగా 162 లక్షల రూపాయలు యింకా ఖర్చుపెట్టలేదు. బోర్డునుంచి యిచ్చినవి చూస్తే అపన్నీ పర్సెంటేజి క్రింద చూపిస్తే ఎక్కువ చూపిస్తే దానివల్ల ఫలితం ఏమి వస్తుంది. ఇవే విధముగా జిల్లా పరిషత్తులకు పంచాయతి సమితులకు కొన్ని అమౌంట్సు పంచాయత్ రోడ్సుకు తెలంగాణా రీజినల్ కమిటి ఫండ్సు రోడ్సుకు ట్రాన్స్ ఫర్ చేశారు. జిల్లాపరిషత్తులకు ట్రాన్స్ఫర్ చేసినంత మాత్రాన 100 పర్సెంటు ఎక్స్‌పెండిచర్ అవుతుందా? యాక్చువల్‌గా ఈ ఏజెన్సీసు ద్వారా యీ యిన్స్టిట్యూషన్సు ద్వారా ఎంత ఎక్స్‌పెండిచర్ జరిగిందో లెక్కలు తీసి అప్పుడు యదార్థమైన పరిస్థితి మన దృష్టికి వస్తుంది. అదే విధముగా ఎలక్ట్రిఫికేషను గురించి చాలా ఎలక్ట్రిపై అయినవని అభివృద్ధి అయినవని చెప్పారు. మొత్తం 589 గ్రామాలు ఎలక్ట్రిపై చేయాలని పెట్టారు. అందులోంచి 485 గ్రామాలు టి.ఆర్.సి. ఫండ్సుతో మిగిలిన 104 గ్రామాలు నార్మలు ప్లాను ప్రొవిజను బోర్డు తమ రిసోర్సెస్ ద్వారా ఎలక్ట్రిపై చేస్తామని పెట్టుకొన్నారు. లాస్టు యియర్ అందులో యాక్చువలుగా 425 మాత్రమే ఎలక్ట్రిపై అయినవి, 589 గ్రామాలకు 425 గ్రామాలకు ఎలక్ట్రిపై చేయబడినవి. ఆంధ్రప్రాంతములో పోల్చి చూడండి. 70-71 సం. రములో కోస్తలు ఆంధ్రాలో అదనముగా ఎలక్ట్రిఫైడ్ అయిన గ్రామాలు 304, కాని దాని టార్గెటు 143 గ్రామాలు. అని రెవ్యూ ఆఫ్ ది స్టేటుప్లాను అని పైనాన్సు మినిస్టరుగారు యిచ్చిన పుస్తకములోనేవుంది. అక్కడ ఎలక్ట్రిపై చేసినందుకు నేను బాధ పడడము లేదు. తప్పకుండా చేయవలసినదే. అదే విధంగా అన్ని ప్రాంతాలు చేయాలని మనవి చేస్తున్నాము. అక్కడ ఎట్లా చేయగలిగారు? బోర్డుకు డబ్బు లేదని అంటారే. 169 లక్షలు బోర్డు దగ్గర వుండగా ఈ సం.రము రీజినల్ కమిటి ఆమోదముతోనే 3 కోట్లు ప్రొవిజను పెట్టారు అనుకోండి. రూరల్ ఎలక్ట్రిఫికేషనుకు 169 లక్షలు ఖర్చు పెట్టనంత వరకు ఈ సం.రము చూపించిన 3 కోట్ల ప్రొవిజను రిలీజు చేయవద్దని మనవిచేస్తున్నాను. ఆ మొత్తమును వారు ఖర్చు పెట్టామని చెప్పినపుడే మిగతా పర్క్సుకి రిలీజు చేయాలి కాని అంతవరకు యివ్వడం కూడదని మనవిచేస్తున్నాను. ఈ సం.రము మొత్తము ప్లాను 105 కోట్లు వుంది. దానిలో 66 కోట్లు ఆంధ్ర ప్రాంతానికి, 39 కోట్లు తెలంగాణాకు కేటాయించడము జరిగింది. 39 కోట్లలో పవరు జనరేషనుకు 16 కోట్లు ప్రొవైడ్ చేశారు. దానివల్ల రూరల్ ఎలక్ట్రిఫికేషనుకు ఏమీ మిగలడము లేదు. పవరు జనరేషను అవసరమేను 62.5 మె.వా. కెపాసిటీతో రామగుండం బి స్టేషన్ కమీషను అవుతుందని ఆర్థిక మంత్రిగారు తమ ఉపన్యాసములో చెప్పారు. అంతకు ముందుగానే తెలంగాణా ప్రాంతము పవరు జనరేషములో 75.4 మె. వా. సర్‌ప్లస్ గా వుంది. 1, 2 సం.లు వరకు లార్జిస్కేలులో రూరల్ ఎలక్ట్రిఫికేషను కార్యక్రమాలు జరిపినా సరిపోయే పవరు యిక్కడ వున్నది. దానిపైనా రీజినల్ కమిటి ఏకగ్రీవముగా తీర్మానము చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడము జరిగింది. కొత్తగూడెం థర్మల్ పవరు జనరేషనులో 2/3 వంతులు తెలంగాణా, 1/3 వంతులు ఆంధ్ర భరించాలని భార్గవా చెప్పారు కాబట్టి చేస్తున్నామంటున్నారు దానిని. అభివృద్ధి చేయవద్దని అనడము లేదు. డెవలప్ చేయండి.

రెస్టు ఆఫ్ ది స్టేటు డబ్బుతో డెవలప్ చేయండి. తెలంగాణాలో కన్‌జ్యూమ్ చేసే పరిస్థితి లేనప్పుడు 10 కోట్లు రూపాయలు ఒక్కొక్క సం.రములో లాక్ అప్ అయి వుంటే మిగతా కార్యక్రమాలకు డబ్బు ఎక్కడ వుంటుంది? ఈ విషయంలో రీజనల్ కమిటి ఏకగ్రీవముగా తీర్మానము చేసి ప్రభుత్వానికి పంపించడము జరిగింది. దీనిపైన ఆర్థిక మంత్రిగారు ఏమి చెబుతారో తెలుసుకోవలసి వుంది. ఎడ్యుకేషను డిపార్టుమెంటు గురించి కొంత మనవి చేస్తాను. పాఠశాలల్లో పరీక్షలను రద్దు చేస్తూ అందరిని ప్రమోట్ చేయాలనేది ప్రొవిజనల్ డెసిషను తీసుకొన్నామని ఎడ్యుకేషను మినిష్టరుగారు రీజినల్ కమిటీకి వచ్చినపుడు గాని, ఇంతకు ముందు గాని ఇక్కడ చెప్పడము జరిగింది. కాని ఆర్థిక మంత్రిగారు తమ ఉపన్యాసములో స్పష్టగా చెప్పారు.

It has been decided that from the year 1971, there should be on detention of students at the end of any class, except at the stages where they have to take a common examjnation at the district or State level, viz.. in the Seventh class and Tenth class. It is expected that this decision which is basen on sound educational considerations will be of immense benefit to the stuaents, pacticularly those belonging to backward regions.

ఒక మంత్రిగారు చెప్పిన దానికి ఇంకొక మంత్రిగారు చెప్పినదానికి తేడా వస్తున్నది. అది తెలంగాణాకు సంబంధించినంత వరకు ప్రొవిజనులా? లేక అది గవర్నమెంటు డెసిషనా అనేది స్పష్టము చేయవలసిన అవసరము వుంది. పరీక్షలను పెట్టకుండా ప్రమోటు చేస్తామని స్టేటుమెంటు యిచ్చినంత మాత్రాన ఎడ్యుకేషనల్ స్టాండర్డ్సు ఇంప్రూవ్ కావు ... పరీక్షలు వుండక్కరలేదని ప్రపంచములోని గొప్ప గొప్ప విద్యావేత్తలు, ఎడ్యుకేషను కమీషన్సు సిఫార్సు చేసిన మాట వాస్తవమే. పరీక్షలు పెట్టవద్దని అన్నపుడు ఆల్టర్‌నేటివ్ సజెషన్సు యిచ్చారా, ఆల్టర్‌నేటివ్ సజెషన్సు సజెస్టు చేయకుండా పరీక్షలు లేకుండా ప్రమోటు చేస్తాము అంటే రియాక్షన్ వస్తుంది. స్టాండర్డ్సుని అభివృద్ధి చేయడానికి, క్రియేటివ్ జీనియస్‌ని ఎంకరేజి చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము అంటే అర్థము వుంది. కాని వాటిని చెప్పకుండా పరీక్షలు లేవు అంటే నేచురల్‌గా రియాక్టు అవుతారు. ఆ వివరాలతో స్టేటుమెంటు అసెంబ్లి అయ్యే లోపల ఇక్కడ పెడతామని విద్యామంత్రిగారు వేరే సందర్భములో స్టేటుమెంటు యిచ్చారు. ఆ వివరాలు వస్తె వాటిమీద చెప్పవచ్చును. ఈ ప్రభుత్వాలు ఈ దేశములో ఎంతకాలము అయితే ప్రైవేటు, మిషను స్కూల్సును వుంచుతారో అంతకాలము మన ఎడ్యుకేషనల్ స్టాండర్డ్సు అభివృద్ధి కావు. నా పిల్లలు కాన్వెంటులో చదువుతూ వుంటే నా గ్రామములో వుండే పాఠశాలను గురించి ఆలోచించవలసిన అవసము కలుగదు. న్యూ రిచ్ క్లాస్ అని డెమక్రసిలో ఏర్పడుతున్నది, వారి పిల్లలను ప్రైవేటు స్కూల్సుకే పంపిస్తారు. గవర్నమెంటు స్కూల్సుకు ఎవరూ పంపించరు. అందువల్ల మొత్తము ఎడ్యుకేషనును నేషనలైజు చేసితేనే ఈ దేశము బాగుపడుతుందని మనవి చేస్తున్నాను. వైబర్ ఫ్లాడ్ స్కూల్సుని ఏర్పాటు చేసితేనే ఈ దేశము బాగుపడుతుంది. ఏ ప్రాంతము పిల్లలు ఆ ప్రాంతములో చదువుకోవలసి వుంటుంది. దానివల్ల ఆ ప్రాంతములో స్టూడెంట్ ఫ్లైట్, విద్యావేత్తలు వారి ఏరియా

లో వుండే స్కూల్సుయందు శ్రద్ధ తీసుకొంటారు. వారి పిల్లలను అక్కడ వుండే స్కూల్సుకే పంపించవలసి వుంటుంది. అప్పుడు ఎడ్యుకేషను అభివృద్ధి అయి దేశం బాగుపడుతుంది. స్పెషల్ స్కూల్సు ఎవరికొరకు వున్నవి? మెరిట్ స్టూడెంట్సు ఏ పిల్లలు అయినా గాని వారికి స్పెషల్‌గా స్కాలర్‌షిప్స్ యిచ్చి చదువుకొనే దానికి స్పెషలైజ్డు స్కూల్సు గాని, కాలేజీలు గాని పెడితే రూరల్ ఎడ్యుకేషను స్టాండర్డు అభివృద్ధి అవడానికి అవకాశము వుంటుంది.

ఇప్పుడు టోటల్ ఇంటిగ్రేషను కావాలంటే కులాలు మతాలు పోవాలి. అవన్నీ పోవాలంటే మొదట ఎడ్యుకేషను సిస్టమ్ మారాలి. ఎడ్యుకేషను నేషనలైజ్ చేసినా కూడా మనం కోరుకుంటున్న సోషలిజం, మనం దూరం చేయాలనుకుంటున్న అసమానత్వంను ఆశయాలను సాధించటానికి ప్రభుత్వం వద్దతగిన ఇన్‌స్ట్రుమెంటు లేదనడంలో సందేహంలేదు. దానినిగురించి ప్రభుత్వం ఆలోచించాలనికోరుతున్నాను. ఎడ్యుకేషను విషయం వచ్చింది కాబట్టి ఈ సందర్భంలో ఉస్మానియా యూనివర్శిటి గురించి కొన్ని మాటలు చెప్పవలసి వుంది. ప్రభుత్వం ఉస్మానియా యూనివర్శిటిని స్టార్వ్ చేస్తున్నది. ఎన్నిసార్లు ఈ సభావేదిక నుండి ఫిర్యాదులు చేసినా, ఎన్ని తీర్మానాలు చేసినా. ఎన్ని విజ్ఞప్తులు పంపుకున్నా అవన్నీ అలాగే వుంటున్నవి. యూనివర్శిటి వారు తమ రిక్వైర్‌మెంట్సు ఏది చెప్పినా సెక్రటేరియట్‌లో లేదని అంటారు. వారికి వున్న ఈ స్పిర్టు పర్సనాలిటి సరైనది కాదు. ఆ యూనివర్శిటికి 151. 63 లక్షలు రీజినల్ కమిటి నుంచి సర్‌ప్లస్ ఫండ్స్ నుండి ఇచ్చాము. ఎలక్ట్రిసిటి మీద వచ్చే ఇంటరెస్టును బాండ్స్‌లో ఇన్వెస్టు చేసి దానిమీద వచ్చేదానితో న్యూ ఫాకల్టీస్ ఓపన్ చేయటానికి దానికి ఖర్చు పెట్టాలని అనుకున్నాము. దానిని రొటీన్ ఖర్చుగా పెట్ట కూడదని కండిషన్ పెట్టాము. కాని ప్రభుత్వం ఏమీ ఇవ్వకపోవడం వల్ల యూనివర్శిటిలో శాలరీస్ మీట్ కావడం కూడా కష్టం అవుతున్నది. ప్రభుత్వం యాన్యువల్ రికరింగ్ గ్రాంటు కూడా ఇవ్వడం లేదని చెబుతున్నారు. ఉస్మానియా యూనివర్శిటిని ఇతర యూనివర్శిటిలతో పోల్చడం సరైనది కాదు. ఉస్మానియా యూనివర్శిటిలో యూనివర్శిటి నడిపే కాలేజీలు ఎక్కువ వున్నాయి. మిగిలిన యూనివర్శిటిల్లో ఎఫిలియేటెడ్ కాలేజెస్ ఎక్కువ వున్నాయి. ప్రతి విషయంలో కూడా ఉస్మానియా యూనివర్శిటికి ఇచ్చేది తక్కువగా కన్పిస్తున్నది. ప్రభుత్వం ఎందుకు ఈ పక్షపాత వైఖరి అవలంబించి గ్రాంట్సు రిలీజ్ చేయడంలేదో అర్థం కావడంలేదు. డి. ఎస్. రెడ్డిగారున్నప్పుడు పాలిటిక్స్ వున్నాయేమో కాని ఇప్పుడు పాలిటిక్సు లేవంటున్నారు ఇప్పటికైనా వెంటనే ఆ యూనివర్శిటికి డబ్బు రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

ఇక, మునిసిపల్ కార్పొరేషన్ వ్యవహారం వుంది. మునిసిపల్ కార్పొరేషన్ రిజల్యూషన్ నెం 81, 31—1—70 లో పాస్ చేసింది.

**Resolution No. 81 dated 31st January 1970.**

On the basis of the note of the Commissioner and the Resolution No. 845 dated 22nd February 1969 of the Standing Committee, the General Body of the Corporation unanimously accorded sanction to allot the land situated at Vidyanagar railway station to the

hut-dwellers at a nominal cost of Rs. 0—50 Paise per sq. yard excluding the land occupied by the road pits. The transfer of the property should be effected without delay within two months, అని చెప్పి దాని మీద లోకనాధన్ కమిటి వారు ఎంక్వయిరి చేసినప్పుడు వారేమన్నారంటే It is reported that the approximate rate of the land under reference as per the prevailing market rate is about Rs. 4 to Rs 5 per sq. yard. When the hwt-dwellers themselves had requested the Municipal Corporation in the year 1961 to dispose of the land to them at reasonable price and when the General body of the Corporation had decided to dispose of the land to the hut - dwellers in January 1970, the question of disposing of the land to the hut-dwellers at a nominal ccst of Rs. 0-50 per sq, Yard when the prevailidg market rate is repported to be Rs. 4 to Rs 5 per yard, would not have arisen. Moreover the authorities of the Municipal Cerporation should have taken steps to develcp the land the liad under Slum Improvement scheme, eitherthe landinto suitablebuilding sites orconstructedtenements and allot them to the hut-dwellers for purpose of rehabitaliting them. I am of the view that the decisions taken by the respective authorities of the Municipal Corporation were not only against the financial interests of the Municipal Corporation but constitute acts done in abuse of their powers.

అధ్యక్షా, మునిసిపల్ కార్పొరేషనును డిజాల్వ్ చేయడానికి ఇది ఒక దార్జి. ఈ రిజల్యూషను పాస్‌చేసే అధికారం లేదని. కాని పబ్లిక్మెంట్‌గా స్పెషలు ఆఫీసరు on the direction of the Government, this Resolution has been restored; it has been restored with a direction that this land of 5 acres should be given to one Mr. Narsimha at the price of Re. 0.50 Haise per sq. yard: కానిఅదేభూమిని ఈమధ్య మ్యునిసిపల్ శాఖ ముఖ్యమంత్రి మంత్రిగారు విద్యానగర్ నల్లకుంటలోని కార్పొరేషను హట్ డ్వెల్లర్స్‌కు సర్టిఫికేట్స్ ఇస్తున్నామని, పంచుతున్నామని చెపారు. ఆ భూమిని నరశింహ అనే ఆయనకు 20 వేలకు రిజిష్టరు చేశారు. చాలా పెద్ద ఫంక్షను జరిపారు. ఏ తీర్మానం తప్పు చేశారని మునిసిపల్ కార్పొరేషను రద్దు చేశారో అదే తీర్మానాన్ని రెస్టోర్ చేయడమే కాకుండా ఒక్క వ్యక్తికి నామినల్‌ప్రైస్‌కు ఇచ్చారు. నరసింహ అనే వ్యక్తికి 5 ఎకరాల భూమిని ఎకరం 50 పైసల చొప్పున ఇవ్వడం. పెద్ద ఫంక్షన్ జరపడం యధార్థం కాదా అని అడుగుతున్నాము. దానిగురించి మంత్రిగారు ప్రత్యేకంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఇదే నిజం అయితే మంత్రిగారు రాజీనామా చేస్తారా? నేను ప్రూవ్ చేస్తాను.

ఇక. సర్వీసెసు విషయం వుంది. ఇది ఒక పెద్ద గాథ. ఇన్ని కేసెస్ హై పవర్ కమిటీకి రిఫర్ అయ్యాయి. ఇన్ని కేసెసు జాయింట్ సెక్రటరికి రిఫర్ అయ్యాయి, ఇన్నిటిని డిస్‌పోజ్ చేశాము అని ఒక స్టేటుమెంటు యిచ్చారు.

తెలంగాణా వుద్యోగుల సీనియర్‌మోస్టు వుద్యోగుల నుండి ఎన్. జి. ఓ. ల వరకు 28—2—1968 నుండి 16—4—71 వరకు 15 రిట్‌పిటిషన్సు హైకోర్టులో

దాఖలు చేయడము వారి యొక్క కోరికలను మన్నించి, వారివి న్యాయమైన కోరికలు గాబట్టి తీర్పు చెప్పడము జరిగింది. కాని ప్రభుత్వము వాటి గురించి పట్టించుకోలేదు. ఏదైనా వుంటె క్లారిఫికేషను కొరకు ఢిల్లీకి వ్రాశామంటారు. డిలే చేయడము అదే పనిగా పెట్టుకొని వారికి యిబ్బందులను సృష్టిస్తున్నారని యీ ప్రభుత్వాన్ని చార్జి చేస్తున్నాను. ఈ ప్రభుత్వమువద్ద రికార్డు వుంది. సర్వీసు కమిటి ఆఫ్ రీజినల్ కమిటీలో పరిశీలించడము జరిగింది. తెలంగాణా వుద్యోగులకు ఎక్కడైనా అనుకూలంగా తీర్పు వచ్చినా. దానిని ఏదో విధంగా డిలే చేయడము జరుగుతున్నది. ఈ మధ్యన కొందరు ఆర్. డి. ఓ. లు హైకోర్టులో రిట్ వేశారు — అంతకన్న మొదలు సంవత్సరమున్నర క్రింద కూడా రిట్ దాఖలు చేశారు — ఏమైంది తెలియదు. కాని యిద్దరు ఆంధ్ర పర్సనల్. శివాజీరావు అవినారాయణరెడ్డి రిట్ దాఖలు చేశారు. సీనియారిటి ఒవర్‌లుకు చేశారని. ప్రభుత్వాన్ని రెస్పాండెంటుగా చేశారు — వారు జూలైలో రిట్ దాఖలు చేశారు, హియరింగ్ అన్ని అయినాయి. మిగతా రిట్స్‌లో అయితే ప్రభుత్వము కౌంటర్ దాఖలు చేయడము జరుగుతుంది. ఈ విషయములో కౌంటర్ వేయలేదు. కంటెస్టు చేసేవారు లేకపోతే కోర్టు మెరిట్సు, డిమెరిట్సులోకి పోదు. కంటెస్టు చేయనందువల్ల, వారికి ప్రమోషన్ యివ్వవలసిందని హైకోర్టు తీర్పు చెప్పడము, తీర్పు చెప్పిన మరుక్షణమే వారికి ప్రమోషను యివ్వవలసిందిగా ఆర్డర్స్ వేయడము జరిగింది. ఏ ఏ ప్రాంతాలలో అయితె వారు పని చేస్తున్నారో అక్కడనే వారికి ప్రమోషను యివ్వమని చెప్పడము అయింది. దీనిని పక్షపాతము అనకపోతే ఏమనాలి? ఇది తెలంగాణా ప్రజలకు తెలిసినప్పుడు, వుద్యోగులకు తెలసినప్పుడు, ఆంధ్ర పాలకులు అన్యాయము చేశారని బాధ కలుగకపోతే ఏమి కలుగుతుంది? ఇదే కేసులో, యీ ప్రమోషను దొరికినవారు, వారి నెంబర్స్ పబ్లిష్ చేశారు — ఒకరి నెంబరు 288, యింకొకరి నెంబరు 253. వారిపైన ఎంతో మంది వున్నారు. హైకోర్టులో రిట్‌లో వున్నవారు వున్నారు. ఇట్లా జరుగుతున్నది. గవర్నమెంటు ఆఫ్ యిండియా, చవాన్‌గారు హోం మినిస్టరుగా వున్నప్పుడు, అపోజిషన్ లీడర్ వి. బి. రాజుగారు, యిటువంటి విషయాలు లేవదీసినప్పుడు ప్రభుత్వము హామీ యిచ్చింది. అవన్ని వుండగా డేలైట్ యింజస్టిస్ జరుగుతుంటే ఏమనాలి? 16 రిట్స్ పెట్టుకొని తెలంగాణ వుద్యోగులు అవస్థలు పడి తీర్పులు తెచ్చుకుంటే వాటిని అమలుపరచడానికి గవర్నమెంటు ఆఫ్ యిండియాకు క్లారిఫికేషనుకు అని వ్రాయడం. అదే ఆంధ్ర వుద్యోగులు అయితే వెంటనే పోస్టింగ్స్ చేయడము, యిట్లా జరుగుతున్నది. అట్లాగే ఆర్. టి. సి. లో జరిగింది. ఈమధ్యన 28—6—71 నాడు డి. సి. స్. పోస్టుకు 28 మందిని పిలిచారు సెలక్షను కొరకు. 28 మందిని పిలిచి 9 మందిని సెలక్టు చేశారు, యింటర్వ్యూ చేశారు. మిగతావారిని అక్కరలేదని కావలసిన కోటా పూర్తి అయిందని. 7 గురిని సెలక్టు చేశారు. యిద్దరిని వైటింగు లిస్టులో పెట్టామని చెప్పారు. ఆ ఆర్డర్ పార్టి హైకోర్టుకు పోయింది. 30, 35 సంవత్సరాల సర్వీసు వున్నవారు. పూర్వము ఎన్. ఎస్. ఆర్. కు ఎటాచ్ అయి నేషనలైజ్ అను సర్వీసు వున్నప్పటినుంచి పని చేసినవారు, 35 సంవత్సరాలు తమ సర్వస్వాన్ని యిందులో ధారపోసినవారు వున్నారు. అందులో రూల్ ఏమన్నారంటే గ్రాడ్యుే

యేట్ అయి వుండాలన్నారు. లోగడ గ్రాడ్యుయేట్ అన్నప్పుడు దానిని రిలాక్స్ చేశారు. ఈ విషయములో మాత్రము చేయలేదు. డైరెక్ట్ రిక్రూట్ మెంట్ చేయవలసి వుండె. ఆ విధంగా చేయలేదు. అగ్రీవ్డ్ పార్టీవారు హైకోర్టులో రిట్ కు వెళ్ళినారు. స్టే తెచ్చుకున్నారు. యాజ్ ఎగ్‌నెస్ట్ టు దట్ బోర్డువారు హైకోర్టుకు వెళ్ళి స్టే వెకేట్ చేయించుకొని పోస్టింగ్ ఆర్డర్స్ యివ్వడము జరిగింది. ఆర్. టి. సి. లో 7 డివిజన్స్ వున్నాయి, తెలంగాణాలో 4 ఆంధ్రలో 3. అయితే వాటిలో వుండే 7 గురు ఆఫిసర్స్‌లో ఒకే ఒక తెలంగాణా వాడు యీ రోజున వున్నాడు In autonomous hodies and corporate bodies employment facilties will be provided to the people of this region అని చెప్పారు. ఈలా చూచే వరకు యిటువంటి అన్యాయము జరుగుతున్నది. ఇకపోతే కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు విషయము చూడండి. నేటివరకు 32 మంది డిప్యూటి రిజిష్ట్రార్సు ఆ ప్రాంతానికి చెందినవారు. యిక్కడ, తెలంగాణా పోస్టుసులో పని చేస్తున్నారు. 16 మంది స్పెషల్ కేటగిరి డిప్యూటి రిజిస్ట్రార్సు పని చేస్తున్నారు, యాజ్ ఎగేన్‌స్టు ది తెలంగాణా పోస్టుసు. except in Hyderabad and Warangal Districts, all other posts are held by others. తెలంగాణా వారు లేరు. దీనివల్ల ఏమి అవుతుంది వర్కు సఫర్ అవుతుంది. ఏప్లాన్ వచ్చినా. ఏ స్కీం వచ్చినా అవి సక్రమంగా జరగడములేదు. ఇక్కడి పోస్టుసులో, అక్కడివారిని ట్రాన్సుఫర్ చేసి ప్రమోషన్సు యిచ్చి, పెట్టినట్లయితే. యిక్కడవారిని డిప్రయివ్ చేసినట్లు అవుతుందా గాదా, గవర్నరుగారు తమ ప్రసంగములో ముల్కీ రూల్సును యింప్లిమెంటు చేస్తున్నామన్నారు. డిశంబరులో ముఖ్యమంత్రిగారు చేస్తున్నామని స్టేటుమెంటు యిచ్చారు. దాని గురించి యిక్కడ అడిగితే గవర్నమేంటు ఆఫ్ యిండియాకు వ్రాశామంటున్నారు. రీజినలైజేషన్ ఆఫ్ సర్వీసెస్ గురించి గవర్నమెంటు ఆఫ్ యిండియాకు వ్రాశారు. ముల్కీ రూల్సు గురించి వ్రాశారు, అసలు ముల్కీ రూల్సు గురించి వ్రాయవలసిన అవసరముందా? రీజినలైజేషను అంటే కొంత స్పెషల్ మేటర్, ఒక స్కీము ను ఎవాల్వ్ చేయవలసిన అవసరము వుంది. కాని ముల్కీ రూల్సు గురించి హైకోర్టు ఫుల్ బెంచీవారు తీర్పు యిచ్చిన తరువాత. ప్రభుత్వము హామీ తరువాత నేటివరకు యింప్లిమెంట్ చేయకపోవడములోని అంతరార్థము ఏమిటి? అసలు అది ఒకటి చేస్తేచాలు. 99.99 పర్సంట్ గ్రీవెన్సెస్ మారము అవుతాయి. సంవత్సరము అయినా చేయడములేదు. గవర్నరుగారు తమ ప్రసంగములో చేస్తున్నామని చెప్పారు. దీనికి ఏమి సమాధానము చెబుతారు అని అడుగుతున్నాను: ఇకపోతే. మన స్టేటు లెవల్‌లో చాలా ఎపెక్సు కో-ఆపరేటివ్స్ వున్నాయి. కో-ఆపరేటివ్ ల్యాండు మార్టిగేజ్ బ్యాంకు. సెంట్రల్ బ్యాంకు, హౌజింగ్ ఫెడరేషను. మార్కెటింగు ఫెడరేషను. కో-ఆపరేటివ్ యూనియన్, పెద్ద పెద్ద సంస్థలున్నాయి, కానీ వీటిల్లో చూపితే తెలంగాణవారు 5 పర్సెంటు కూడా లేదు. అందులో ముఖ్యంగా ల్యాండు మార్టిగేజ్ బ్యాంకులో లీగల్ అసిస్టెంట్సు, యితర ఆఫీసర్స్, ఎవరైవావరే, నాట్ యీవన్ వన్ యాట్ దేర్. అదే పరిస్థితి మార్కెటింగు ఫెడరేషములో వుంది. హౌసింగ్ ఫెడరేషములో వుంది. ఈ విధంగా జరుగుతున్నది. మార్కెటింగు ఫెడరేషములో one Mr. Brahmanda

Reddy misappropriated to the tune of Rs. 50,000/-; he was caught but everything was hushed up, ఆదిలాబాదు డి.సి.ఎం.ఎస్. లో ఆడిట్ అవుతున్నదా ? ఇన్ని సంవత్సరముల నుండి కావడము లేదా ? అక్కడ ఒక రామిరెడ్డి అని, డి.ఆర్. 8 సంవత్సరాల నుండి డిప్యూటేషనుపైన వున్నాడు. ...

గవర్నమెంటు రూలు ప్రకారం 3 సంవత్సరాల కంటె ఎక్కువగా ఉండరాదు 8 సంవత్సరాలనుంచి ఒకేవ్యక్తి అక్కడ ఉంటున్నారు. దీనిలో ఉన్న ఆంతర్యము, రహస్యము ఏమిటో తెలియదు. నలగొండలో కూడ 6 సంవత్సరాలనుంచి ఒకే వ్యక్తి ఉంటున్నారు. కోపరేటివ్ గురించి రెండు మంచి మాటలు చెబుతాను. ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రారు గారు ఎడ్మినిస్ట్రేషను డిసెంట్రలైజు చేశారు. ప్రతి తాలూకాకు డిప్యూటి రిజిస్ట్రారు చేసేటట్లు చేశారు. పూర్వపు హైదరాబాదులో ఇటువంటి సిస్టము ఉండేది. ఆ ఓల్డు హైదరాబాదు సిస్టము ఇప్పుడు ఇంట్రొడ్యూసు చేశాము. వారు నెలకు 20 రోజులు టూరు చేయాలి. వారులేనప్పుడు అక్కడ ఎవరూవుండరు కాబట్టి ఎల్. డి. కర్కులయిన ఎక్కడయినా సర్ప్లస్‌గా ఉంటే వారిని తీసిగాని బడ్జటులో ప్రొవైడు చేసిగాని ప్రతి తాలూకా లెవెలులో సబ్‌రిజిస్ట్రారుఆఫీసులో ఒక యల్. డి. క్లర్కును వేయాలని మనవి చేస్తున్నాను.

ఇక హవుసింగు ఫెడరేషను ఉంది, సుపరు బజారులో. అక్కడ ఉద్యోగం నుంచి రిటైరు అయిన తరువాత ఆంధ్రన్‌ను వేస్తున్నారు. పర్కి అనే ఆయనను ఫెడరేషనులోనూ శ్రీరామమూర్తి అనే ఆయనను సుపరుబజారులోనూ పెట్టారు. ల్యాండు మార్టిగేజు బాంకులో 5 శాతము కంటే ఎక్కువగా తెలంగాణావారు లేరు. డెవలప్‌మెంటు ఆఫీసరులు 175 మంది ఆంధ్రస్ ఉన్నారు. ప్రభుత్వ ఆర్డర్సు మాత్రము తెలంగాణా ప్రాంతాలవారికి సరయిన నిష్పత్తి మెయిన్‌టెయిను చేయాలని ఉన్నవి. ఆ ఉత్తరువుల పాటించని వారికయిన చర్య ఏమీ తీసుకొనలేదు. ఇంత ఆందోళన జరిగిన తరువాత కూడ ఒక ఉద్యోగి పయిన యినా ఆర్డర్సు ఎందుకు పాటించలేదని అడిగి చర్యతీసుకోలేదు. సెక్రటేరియట్‌లో గాని హెడ్స్ అఫ్ ది డిపార్టుమెంటులలో గానితెలంగాణావారి విషయంలోఆర్డర్సుసరిగా Implementచేయలేదు.ఎడిషనల్ చీఫ్ శక్రటరిగారు స్యూటబుల్ పరసనల్ దొరకలేదంటారు. ఇంతమందిలో ఒక తెలంగాణా ఉద్యోగి కూడ ఎస్టాబ్లిష్‌మెంటు మాన్ చేయలేరా అని అడుగుతున్నాను. ఇటువంటివి జరుగుతుంటె ఉద్యమం రాకుండా ఎట్లాగ ఉంటుంది. ప్రభుత్వ దృక్పథంలో మార్పు రానంతవరకూ తెలంగాణా ప్రాంతం వారికి న్యాయం జరగదు. ప్రధాన మంత్రిగారు చొరవ తీసుకుని సమస్య పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఇందిరాగాంధిగారి పాలసి తోటి వారికి మెజారిటి వోట్లు పడ్డాయి. తెలంగాణా సమస్యవయిన పదిమంది తెలంగాణా పార్లమెంటు సభ్యులతో మాత్రము సంప్రదింపులు చేస్తుంటే ప్రజలలో ఎంత కోపము తాపము, తాపత్రయము ఉన్నదో తెలుసుకోవాలి. అది ఆలోచించకుండా ప్రత్యేక తెలంగాణా కోరడం లేదని ముఖ్యమంత్రి గారంటున్నారు. ఒక వయిపు ప్రధాన మంత్రిగారు యీ సమస్య పరిష్కరించడానికి

ముందుకు వచ్చినప్పుడు వారితో ఒక కన్‌స్ట్రక్టివ్ ఆటిట్యుడుకు ప్రజాసమితి అవలంబించినప్పుడు ప్రొవోక్ చేయడం ప్రజలను రెచ్చగొట్టడము మంచిదికాదు. ఇటువంటి పద్ధతి ప్రజాస్వామ్య మనిపించుకోదు. పెద్దల యెడల గౌరవం చూపించునట్టిది కూడా కాదు. తెలంగాణా సాధించాలంటే పార్లమెంటు ఆమోదము, ప్రధాన మంత్రి ఆమోదము కావాలి. మేము మ్యుచువల్ అటిట్యుట్‌తో యీ సమస్య పరిష్కరించుకుందామంటే రూలింగు పార్టీవారు ఇటువంటి వాతావరణం సృష్టించడం మంచిది కాదు. తమకు తెలుసు, మొదటిసారి ఆంధ్ర తెలంగాణా లెజిస్లేటర్సు మీటింగు జరిగింది. ఆంధ్ర తెలంగాణా బేధభావం కల్పించినది ఎవరో తమకు తెలుసు. సెపరేట్ తెలంగాణా స్లోగన్ మేము విడనాడలేదు, మాకు న్యాయం కలిగేవరకూ అది ఉంటుంది. చనిపోదు. మానసిక పరివర్తన వచ్చిన తరువాతనే అది చస్తుంది కాని అంతవరకు యీ స్లోగన్ ఉంటుంది. ఇంకా మనవి చేయడానికి టైము లేదు.

చివరకు మనవి చేసేది మన రాష్ట్రములో సత్సంప్రదాయము నెలకోల్పాలి రిసెంటు ఇన్‌స్టెన్సు చూడండి. ఇంగ్లండు చరిత్రలో గాని మన దేశ చరిత్రలో గాని ఇన్‌స్టెన్‌సెస్ ఉన్నవి, మంత్రులు వారిపయిన ఏదయినా నిందారోపణ వచ్చినప్పుడు వారు ఏ విధంగా తమ పదవులకు రాజీనామా చేసి సత్సంప్రదాయాలు నెలకొలిపినారో చూడండి. మనకు ఇన్ని విషయములు జరిగినా గాని మన మంత్రులు వారి గద్దెను పట్టుకొని కూర్చుంటున్నారు. అటువంటి మన నత్వం మంచిదికాదు. అటువంటి మన సత్వంవారు తుడిచివేసే పరిస్థితులు రావడం మనకు చాల అవసరం అని మనవి చేస్తున్నాను.

తుడిచివేసే పరిస్థితులు రాకముందే తమంతట తాము రాజీనామా పెట్టడం అవసరం. ముఖ్యంగా ఇప్పుడు ఏ ఇద్దరి మంత్రులమీద కేసులు నడుస్తున్నాయో, పెండింగులో ఉన్నాయో ఆ ఇద్దరి మంత్రులైనా రాజీనామా చేయాలి. ఇంతమంది మీద హైకోర్టు స్ట్రిక్చర్సు వచ్చినా గాని కేవలం క్రిటిసిజం కాకుండా విత్ కన్సిడర్డు ఒపీనియన్ చెప్పినాగాని దానిని అంటిపెట్టుకొని ఉండి మనం సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించునాము, రామరాజ్యాన్ని స్థాపించునాము అనుకుంటే లాభంలేదు. ఇంత డబ్బు ఇస్తాము. అంత డబ్బు ఇస్తాము అని చెప్పినా. ఎంత చేసినాగాని ఆ లోటు కనిపిస్తుంది. అందుగురించి ఆ విధంగా కనస్ట్రక్టివుగా ఆలోచించాలి. వారు ఆర్థిక శాఖామంత్రిగారు బడ్జెటుపై జవాబు చెప్పేలోగా అటువంటి సాంప్రదాయాలను నెలకొల్పేట్లు చూస్తారని మనవి చేస్తున్నాను. మళ్లీ ఒకసారి ఎడ్యుకేషను సిస్టమ్ను గురించి నేను ఏవైతే సూచనలు ఇచ్చినానో వాటిని గురించి దీర్ఘంగా ఆలోచించండి. ఏదో దీనివలన కొంతమంది మీద ఆర్థికభారం ఎక్కువ కావచ్చు కాని మనం టోటల్ కెపాసిటీని పైకి తీసుకొని రావాలనుకున్నప్పుడు అవి 3, 4 కోట్ల రూపాయలు ఎక్కువ అయితే అది పెద్ద విషయం కాదు. అది ఆబ్‌స్టికల్‌గా ఉండకుండా కనస్ట్రక్టివ్ సూచనలు ఇవ్వడం జరిగిందో వాటిని గురించి ఆలోచించాలని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటాను.

శ్రీ ఎ. రామిరెడ్డి (దుగ్గిరాల) :- అధ్యక్షా, ఘనత ఆర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు బలపర్చుచున్నాను. మొదటగా 56 రోజులు ఎన్. జి. ఓస్. చేసిన స్ట్రయికు సందర్భంగా ఏమైపోతామో అనేటటువంటి ఆందోళనకు చిహ్నంగా మీరు చేసినది తప్పు. ఒక పరిస్థితిలో గవర్నమెంటు వారితో కూర్చొని సెటిల్ మెంట్లు చేసుకోవాలి. మీరుకనుక స్ట్రయికు చేస్తూ పోతే ప్రజాప్రతినిధులు ఎవరూ ఊరుకోరు అనేటటువంటి పరిస్థితికి తీసుకొనివచ్చారు. ఇక ఎప్పుడూ కూడా స్ట్రయికులో పాల్గొనకుండా ఉన్నవారు కొంతమంది స్వప్రయోజనం కోసం, లేక కొంతమంది ఈ యూనియన్స్ యొక్క లీడర్సు తీసికొనివచ్చినటువంటి నిర్ణయంలో ఇష్టం ఉన్నా లేకపోయినా సోదర ఉద్యోగులతో కూడా దీనిలో పార్టిసిపేటు చేసి అష్టకష్టాలకు గురి అయినారు. ఈ సందర్భంలో చక్కటి ఈ ప్రభుత్వ నిర్ణయం ఎన్ని రోజులు జరిగినాసరే దానిని యాక్సెప్టు చేయము. మీరు కనుక చక్కటి పద్ధతిలో వచ్చి కూర్చొని ఒకరిని ఒకరు అర్థం చేసుకొని మీ డ్యూటీలలో మీరు జాయిన్ అవండి. మీ పరిస్థితులను చూస్తాము. మేము ఇతర ప్రతినిధులు చెప్పినట్లుగా మీ యొక్క కష్టనిష్ఠూరాలను గమనించలేనటువంటి ప్రతినిధులము కాము అనే నిర్ణయంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు నిజంగా వారు ఈ వేళ ఇవ్వవలసిన అవసరం లేకపోయినా వారికి ఈ విధమైన పరిస్థితి మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మరి క్యాబినెట్ అంతా ఈ నిర్ణయం తీసుకున్నందుకు నిజంగా రాష్ట్రంలో వారిని అభినందిస్తున్నారు. అందుచేత వీనిలో ఏవిధమైనటువంటి సహృదయంతో ప్రోబ్లమ్సు సాల్వ్ చేసుకోవాలనేటటువంటి దానికి నిర్ణయం తీసుకున్నది. అందుకు ప్రభుత్వం వారిని అభినందిస్తున్నాము. తరువాత ఈ బడ్జెట్ ముఖ్యంగా మనం తీసుకున్నట్లయితే 2/3 అగ్రికల్చర్ అండ్ ఎలక్ట్రిసిటీ ముఖ్యంగా మనది. ఆ వ్యవసాయక రాష్ట్రం అయినందువల్లనే దానికి ఎక్కువగా డబ్బు కేటాయించడం జరిగింది. సంతోషమే. ఈ రోజున మన రాష్ట్రంలో అగ్రికల్చర్ యొక్క ప్రొడక్షన్ చూస్తున్నా లేక అగ్రికల్చరల్ పొసిషన్ పరిస్థితి ఉద్యోగస్తులకంటే మెరుగ్గా లేదన్నమాట ఈ వేళ దాదాపు 30, 40 ఎకరాలు నిజము. ఉన్న కుటుంబము నుంచి 300, 400 రూపాయలకు ఉద్యోగం కోసం ఎగ బ్రాకుతున్నారంటేనే తెలుస్తున్నది. వారి భూమిమీద ఉన్న పనిపాటలు చూసుకుంటే వారికి నష్టంవచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. 10, 15 లక్షల ఎకరాల బంజరు భూములను పంచామని ప్రభుత్వం చెప్పుచున్నది. ఆ భూమిని ఏ ఒక్కరైనా చేస్తున్నారా? చేస్తే వారికి సరైన గిట్టుబాటు ఔతుందా? దానికి పరపతి సౌకర్యాలుకాని వారిని ముందుకు తీసుకొనివెళ్ళే పరిస్థితిని గాని ప్రభుత్వం ఆలోచించాలి. కేవలం వ్యవసాయదారులకు చేసుకొనేదానికి మంచిమంచి పొలాలన్నీ వ్యవసాయ యోగ్యమైన పరిస్థితికి వచ్చేసినాయి. కాని బంజరు భూములు ఎందుకు పనికిరాని చవుడుభూములు కొంతమంది ఒక అపేక్షపల్లిదేశంలో ఉన్నటువంటి పరిస్థితులకు గవర్నమెంటువద్ద పట్టాలుపుచ్చుకున్నారు. తప్ప వేరే లేదు. ఎవరుకూడా కొనే పద్ధతిలో లేరు. ఎవరు భూములు వారు వ్యవసాయం చేసుకొనే అవకాశం లేక ఉన్నటువంటి ధరలు గిట్టుబాటు లేక సామాన్యమైనటువంటి ఆతను వానికి ఉన్న చిన్న వనరులలో వ్యవసాయపు పనులు చేసుకొని దానికి ఇన్వెస్టు చేసి ఫలసాయం తీసేదానికి ఇవేళ ఎవరూ సాహ-

సించేరు. సాహసిస్తే నిజంగా అది ఒక విధమైన భ్రమ కలిగిస్తుంది తప్ప దానిలో ఏ విధమైన ఫలసాయం వచ్చేటటువంటి అవకాశం లేదు. అందుచేత ముఖ్యంగా భారతదేశంలో మొన్న జనరల్ ఎలెక్షన్సు జరిగిన తరువాత దేశంలో ఒక విధమైన సోషలిస్టు విధానం చాలావరకు హెచ్చుగా మాట్లాడుతున్నారు. ఈ సోషలిస్టు నినాదమేకాదు కావలసింది, కార్యాచరణలో ఏవిధమైన పరిస్థితులు ఉన్నాయన్నటువంటిది గవర్నమెంటు ముఖ్యంగా వ్యవసాయ రాష్ట్రం గురించి ఆలోచించాలి. ఎందుచేతనంటే ఏవో స్లోగన్సు అందరితోబాటు మనంకూడా చెప్పేదానికంటే ఇవి ఎంతవరకు ఆచరణ యోగ్యంగా ఉన్నాయో ఆలోచించాలి. వ్యవసాయికంగా కానివ్వండి, ఇతరత్రా కానివ్వండి. ఏదైనా చేసాను అంటే ఈ వేళ గ్రామాలలో రైతాంగానికి ఏవిధమైన నిస్పృహ వస్తుందో మన ప్రభుత్వం గమనించి కేంద్ర ప్రభుత్వానికి సరైన నిర్ణయం చెప్పలేకపోయినట్లయితే వ్యవసాయక సంపదలో ముఖ్యంగా కొంత స్తబ్ధత వస్తుంది. మనం ఈ వేళ పండించేటటువంటి పంటకూడా రాదేమోనని భయం కలుగుతుంది, కారణం వ్యవసాదారునికి గిట్టుబాటు ధర కనిపించడంలేదు. ముఖ్యంగా ఈ వేళ మన రాష్ట్రంలో వడ్లు ధర చూసుకొన్నట్లయితే క్వింటాలు 51, 52 రూపాయలు గవర్నమెంటు నిర్ణయించింది. కాని ఆ ధరకు అటు అగ్రికల్చర్ లేబరుకు కానివ్వండి లేదా బీద తరగతికి కానివ్వండి దొరకడం లేదు. వారు ఇదే 80, 90 రూపాయలు పెట్టి క్వింటాలు కొనుక్కోవలసిన పరిస్థితి కలిగింది. గవర్నమెంటు ముఖ్యంగా ఈ వేళ ఆలోచించవలసింది ఏమంటే ఈ 51 రూపాయలను తప్పకుండా 80 రూపాయలకు సంవత్సరం పొడవునా సప్లయి చేయగలిగితే మరి వారికి చాలా సంతోషము. క్వింటాలు 51 రూపాయలు ఇస్తామనుకుంటే వారికి సక్రమమైన పద్ధతులలో దొరికేట్టు లేదు. గవర్నమెంటు ఫిక్సెడ్ ధర నిర్ణయించాలి. దానివలన అటు రైతుకు లాభం వస్తుంది. ప్రతి సంవత్సరం చౌక ధర డిపోల ద్వారా వారికి సప్లయి చేశామంటే వారికి కూడా ఒకవిధమైనటువంటి చక్కని జీవనోపాధి పరిస్థితికి అనుకూలంగా మనం సప్లయిచేసినవాళ్ళం అవుతాము. అది గనుక లేకపోతే రైతులకు గిట్టుబాటు ధరగా ఉండదు, వారు ఎక్కువ పండించేదానికి కూడా అవకాశం ఉండదు.

శ్రీ ఎస్. విజయరామరాజు (భీమునిపట్టణం):- ఇండస్ట్రీస్ విషయం వున్నది. యీ విషయంలో అన్ ఎంప్లాయిమెంటు మనం తీసుకుందాము. యీ అన్ ఎంప్లాయిమెంటు ప్రోబ్లెమ్ యీ మధ్య చూస్తే స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్ ఏవో పెద్దపెద్ద యిండస్ట్రీస్ వస్తున్నాయి అని అనుకోవడం తప్పితే ఆ ఇండస్ట్రీస్ ఎంతమందిని అన్ ఎంప్లాయిమెంటు పీపిల్‌ను తీసుకోగలుగుతున్నాయి. అక్కడ వున్నటువంటి రా మెటీరియల్స్‌ను ఎంతవరకు వుపయోగించుకుంటున్నారు. నిరుద్యోగ సమస్య పరిస్థితిని సక్రమంగా చేసుకోగలుగుతారా అనుకుంటే ఏ బొంబాయిలోనో, కలకత్తాలోనో, ఢిల్లీలోనో ఇండస్ట్రీస్‌కు యీ రా మెటీరియల్ మోసుకొని పోతున్నారు తప్ప మరి యిక్కడకు రా మెటీరియల్ రావడంలేదు. ఇక్కడ యిండస్ట్రీస్ పనిచేయడం లేదు. పనిచేస్తే 5, 10 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం వున్నది. మనం అనవసరంగా ఫినిష్డ్ గూడ్స్ కొనుక్కుంటున్నాము. అనవసరంగా పెట్టుబాటు ఎక్కువ

లున్నాము. ఇక్కడ రా మెటీరియల్ రాష్ట్రాలలోనే వుపయోగించి దాని దుర్వినియోగాన్ని అరికట్టి యిక్కడ ఉండే నిరుద్యోగులకు నిరుద్యోగాన్ని తొలగించాలని యీ విషయంలో డెఫినెట్ స్టాండు తీసుకోవాలని కోరుతున్నాను. ఎడ్యుకేషన్ సిస్టమ్ మార్పు విషయంలో పరీక్షావిధానం మార్పు విషయం చెప్పారు. యీ మార్పు చాలా హర్షించదగింది. ప్రపంచంలో యితరదేశాలలో ఇదివరకే వున్నది. మనం భారతదేశం మొత్తంమీద ముందుగా యీ విధమైన స్టెప్ తీసుకున్నాము. దానిని యింకొక దారిలో పెట్టటంగా సక్రమమైన పద్ధతిలో వినియోగించుకుంటే ఇది చాలా ఉపయోగపడుతుంది. ఊరికే ఏదో చదువుకోవాలనే వారికి తప్పితే సభ్యతగా చదువుకునేవారికి యిది మంచి అవకాశం యిస్తుంది. యీ విధమైన పట్టుదలతో ప్రప్రథమంగా యీ నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. తరువాత పాడి పరిశ్రమవిషయం. మన రాష్ట్రంలో పాల సరఫరా ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు రైతాంగానికి చాలా ఉపయోగకరంగా ఉంది. ఇటీవల గుంటూరులో కూడా యు.ఎన్.సి.ఎఫ్. సహాయంతో ఒక మిల్క్ ప్రాజెక్టు పెట్టాలనే అసక్తి ఉన్నట్టు వుంది. మినిష్టరు శ్రీ వెంకటరత్నం గారు చాలా కృషి చేస్తున్నారు. స్థలం కూడా సేకరించి దానిని ఒక రూపంలోకి తీసుకువస్తే ఇప్పుడున్న పరిస్థితికి ఇంకా మెరుగ్గా వుంటుంది. సిటీలలో పాలసరఫరా ఇంకా ఎక్కువ కావాలి. మా దగ్గర పాలు తీసుకుంటారో, లేదో అనే భయం గ్రామాలలో వారికి వచ్చేసింది. అందుచేత త్వరలోనే గుంటూరులో ఒక ప్రాజెక్టును పెట్టడానికి కృషి చేయాలి. ఆర్.టి.సి. విషయం వుంది. ఆర్.టి.సి.ని నేషనలైజ్ చేశాము. దేశంలో సోషలిజం అనే పేరుతో నేషనలైజేషన్ టేకప్ చేసున్నాము. ఆర్.టి.సి. పరిస్థితి చూస్తున్నదే. అసలు నేషనలైజేషన్ కానివ్వండి, మరొకటి కానివ్వండి. మనం చెప్పేదానికి అనుగుణంగా మనం నడుచుకోగలిగామా? ఈ పరిస్థితి వున్నట్లయితే ప్రతివారూ మనలను నమ్మరు. మన మాటలమీద మనకే నమ్మకం లేకపోతే మిగతావారు అసలే నమ్మలేని పరిస్థితులు ఏర్పడిపోతున్నాయి. ఆర్.టి.సి. బస్సులలో జనం రద్దీ చూస్తుంటే దీనిని ఎక్స్టెండు చెయ్యవలసిన అవసరం వుంది. ఒక్కొక్క బస్సు వేస్తే 6,7గురికి ఉద్యోగాలు దొరికే అవకాశం వుంటుంది. కాని ఒక బస్సుమీదే 160 మందిని తీసుకువెళ్లే పరిస్థితిని క్రియేట్ చేస్తున్నాముతప్ప సక్రమంగా నడపాలనే పరిస్థితి లేకుండా పోయింది. అందుచేత ప్రతివాళ్లూకూడా ఇవి ఇట్లా అయినాయి; మీరింకా ఏమి చేస్తారనే ప్రశ్నను రూలింగు పార్టీని అడుగుతున్నారు. వీటన్నింటినీ సక్రమంగా మనం నిర్వహించలేకపోయినట్లయితే పబ్లిక్ప్లాట్ఫారం మీదికి వెళ్లినప్పుడు మనం ఈ విషయాలు ఫేస్ చేయవలసిన అవసరం ఉంది. మూడు, నాలుగు జిల్లాలలో నేషనలైజ్ చేయడం, తతిమ్మా వాటికి లేకపోవడం, పాక్షికంగా వున్నారన్న ఆరోపణ కూడా మనమీద ఇంపోజ్ చేసుకున్నట్లు అవుతుంది. మన పాలసీ కరెక్టు అనుకున్నప్పుడు మనం మొత్తంమీద చెయ్యాలి. డబ్బు విషయం అంటారా? గవర్నమెంటువాళ్లు కావాలనుకుంటే వుంటుంది, లేకపోతే లేదు. నిర్దుష్టమయిన కార్యక్రమం పెట్టుకొని ఈ నేషనలైజేషన్ పాలసీలో ఒక విధమైన విశ్వాసం, నమ్మకం కుదిరించితే తప్ప మనం చెప్పే మాటలు ఎంతోకాలం వాళ్లు వినరు. వాళ్లకు నమ్మకం కుదిరించితే

నిర్వహించారు. తీసుకున్నటువంటి ప్రాజెక్టులను ప్రభుత్వం సక్రమంగా నిర్వహించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. శాంతయ్య (పాలేరు):- అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన 1971-72 సంవత్సరం బడ్జెటు బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతున్నాను. ఈ సంవత్సరం నిజానికి ఏ జిల్లాలో చూచినాకాని వర్షాభావం ఏర్పడి కరువు పరిస్థితిచూస్తే చాలా విపరీతంగా వుంది. సామాన్యమైన ప్రజలు ఈ పరిస్థితిని తట్టుకోలేక పోతున్నారు. కష్టపడి రైతు ఈ నాడు అనాస పైరులు తీసుకుంటే పురిటిలోనే సంధి కొట్టినవిధంగా పైరుఖాసులన్నీకూడా మాడిపోయాయి. ఒక్క చెరువుకూడా నిండలేదు. కష్టపడి నారుపేస్తే నారు కూడా నీరులేక ఎండిపోయాయి. ఈ కారణంచేత గ్రామాలలోవుండే సామాన్యజనం ఎక్కడయినా పనులు దొరుకుతాయన్న ఉద్దేశ్యంతో తట్టా, బుట్టా చంకపెట్టుకొని ఇతర ప్రాజెక్టు ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. మనకు బెంగాల్‌నుంచి ప్రజలు వలస ఎట్లా వస్తున్నారో ఆ విధంగా ప్రజలు ఒక పూట తిని, ఒక పూట తినక ఉపవాసాలతో వుంటున్నారు. ఇదంతా ప్రభుత్వమువారి లోపం కాదు. కాని ప్రభుత్వం వారికి ఏదయినా జీవనోపాధిపనులు కలుగజేయాలని మనవి చేస్తున్నాను. ధరలు చూస్తుంటే రోజురోజుకు బియ్యం, తినుబండారాల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. ధరలు అదుపులో పెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రైతు కష్టపడి పండించిన పంట ఆ కాలంలో ధర లేకపోయినా యీ కాలంలో వ్యాపారస్తులు యీ ధాన్యానికి విపరీతంగా ధరలు పెంచి ఆ రైతు కొనడానికి డబ్బులేక యిక్కడ రేషన్ దగ్గర డబ్బులేక ఎన్నో యిబ్బందులు పడుతున్నారు. చౌక డిపోలు పెట్టించి పనులు కల్పించి కష్టకాలంలో ఆదుకోవలసిన అవసరం ప్రభుత్వంమీద ఉంది. పాలేరు ప్రాజెక్టు క్రింద సుమారు 16 వేల ఎకరాలు నీరు లేకుండా ఎండిపోయింది. ఈ పరిస్థితి ఏర్పడడానికి దీనిలో కొంత ప్రభుత్వము ఆలస్యము కూడా ఉందని మనవి చేస్తున్నాను. నాగార్జునసాగర్ కాల్వను పాలేరులో ఎప్పుడో కలపవలసింది. అది జరగక పోవడంవల్ల అక్కడ ప్రజలు యిబ్బంది పడవలసిన పరిస్థితి ఏర్పడింది. అక్కడి ప్రజలకు పనులు కల్పించి జీవనోపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వము మీద ఉన్నది. ఇప్పుడు రైతులు ఎటూకాని పరిస్థితిలో యిబ్బంది పడుతూంటే తక్కావీలు, బకాయీలు వసూలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పుడు యీ ఋణాలు వసూలు చేస్తే సన్నకారు రైతులు చాలా యిబ్బందులు కావలసి ఉంటుంది. ఈ రైతులకు ధాన్యాలు కొరకు ప్రభుత్వము వారు వడ్డీలేని ఋణంయిచ్చి సన్నకారు రైతులను ఆదుకోలసినదిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. నిజంగా యీనాడు ప్రభుత్వమువారు పేద ప్రజలకు సన్నకారు రైతులకు ఎంతో సహాయం చేస్తున్నారు. మొన్న మధ్యంతర ఎన్నికలలో సామాన్య ప్రజలు — సన్నకారు రైతులు, హరిజనులు, గిరిజనులు, లంబాడీలు మొదలగు పేద ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వాన్ని బలపరిచారు. అందుచేత యీ కాంగ్రెసు ప్రభుత్వము మీద యింకా

ఎక్కువ భాధ్యత పడింది. కనుక యీ భాధ్యతను గుర్తించి కాంగ్రెసు ప్రభుత్వము వారు మంచి ప్రణాళికలు వేస్తున్నారు. ఈ ప్రణాళికలను అమలు పరచాలంటే ప్రభుత్వ అధికారుల మీద కూడా చాలా బాధ్యత ఉన్నది. పేదప్రజలు హరిజనులు గిరిజనుకు నివాసస్థలాలు కావాలి. కోటానుకోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల యీ కార్యక్రమాలలో చాలా జాప్యం జరుగుతున్నది.

నా నియోజక వర్గములో 5 సంవత్సరములనుంచి కూడ ఒక రెండు ఊర్లలో ఇళ్ళస్థలాలు కేటాయించలేక పోయినాము. ప్రభుత్వము కేటాయిస్తున్నది గాని ఆ గ్రామాదులలో జనానికి మాత్రము ఏమి చేస్తున్నది కూడ వారికి అర్థం కావడంలేదు. ఈ కార్యక్రమం ఎప్పుడు జాప్యంగానే జరుగుతుంది. ప్రభుత్వము ఎప్పుడైనా దానికి సరియైనటువంటి యాక్షన్ తీసుకొన్నప్పుడు తొందరగా జరుగుతుంది. గాని మామూలుగా అయితే చాలా జాప్యం జరుగుతుంది. ప్రభుత్వము దీనికి డబ్బు కేటాయించినా. ఆ పనులు చూడకుండా వారిని అప్పుడప్పుడు మందలించక పోవడంవలన. కార్యక్రమాలు మందకొడిగా జరుగుతున్నాయి. మీరు ఇన్ని ఎకరాలు బంజరు భూములు పంచిపెట్టాము మన రాష్ట్రములో అని చెప్పుతున్నారు కదా, నిజంగా వాటిని ఆధారము చేసుకొని ఈ పేద ప్రజాసీకము చేస్తునారా లేదా అని చూడవలసిన భాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. ఒకటి. రెండు ఎకరాలు ఒక పేదవాడికి ఇస్తే. వాడు డబ్బు ఉన్నవారికి అమ్మకొంటున్నాడు లేక తాకట్టు పెట్టుకొంటున్నాడు, ఆవిధంగా ప్రభుత్వము ఇచ్చినటువంటి భూమికి విలువ లేకుండా పోతుంది, కనుక, ఈవిధంగా కాకుండా కనీసం 10, 20 మందకి కలిసి సమిష్టి వ్యవసాయ క్షేత్రంగా ఏర్పాటు చేసి వ్యవసాయానికి కావలసిన ఎరువులు. విత్తనములు, ఎద్దులు మొదలగునవి సప్లయి చేసినట్లయితే. దాని మీద వ్యవసాయము చేసుకొనేదానికి వీలవుతుంది. ప్రభుత్వము భూములు ఇచ్చినటువంటి ఉద్దేశము కూడా నెరవేరుతుంది. అప్పుడు పేదవారికి నిజమైన సహాయము కలుగుతుంది వ్యవసాయానికి కావలసిన పరికరాలు, ఇతర సహాయ సంపదలు ప్రభుత్వము కలుగజేయక పోయినట్లయితే మనము లక్షలాది బంజరు భూములు పంచిపెట్టినా గాని, ఈ పేదరికమును దూరము చేసినవాళ్ళము కాము. అదేవిధంగా నిజంగా ఈ వాడు వడ్డీలేని అప్పులు హరిజనులకు, లంబాడీలకు, షికర్ షెక్షన్సుకు ప్రభుత్వము మంజూరు చేస్తున్నారు. కాని ఈ డబ్బు వెంటనే వారికి సకాలంలో అంది. దాని సహాయముతో వారు పాడిపశువులు కొని లేక చిన్న చిన్న వృత్తులు గాని పరిశ్రమలు గాని పెట్టుకొని ఆవిధంగా వారు బ్రతకగలుగుతున్నారా లేదా అనేది చూడవలసిన బాధ్యత అధికారుల మీద ఉన్నది. కనుక ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసినట్లయితే. నిజంగా మన ప్రభుత్వము మనకు సహాయము చేస్తున్నదనే విశ్వాసము పేద ప్రజలకు కలుగుతుంది. మన రాష్ట్ర ప్రభుత్వము నిజంగా చాలా సమర్థవంతమైన ప్రభుత్వము. మన మంత్రి మండలిలోని మంత్రులు కూడ

నిజంగా పేద ప్రజలకు సహాయము చేసే ఉద్దేశము వారికో ఉన్నది. అందుకనే ఎప్పుడు లేనంతటి బడ్జెటు హరిజనుల ఇళ్ల స్థలాలకు గాను వారి వృత్తి పనులకుగాను మన విజయభాస్కరరెడ్డిగారు పెడుతున్నారు. మన విజయభాస్కరరెడ్డిగారు ఆర్థిక శాఖామాత్యులుగా వచ్చిన తరువాత ఈ పేద ప్రజలకు చక్కగా సరిపోయేటంతటి బడ్జెటును పెడుతున్నారు. దీనిని అమలుజరిపేటటువంటి బాధ్యత అధికారులమీద ఉన్నది. నిజంగా ఈ సహకార సంస్థల ద్వారా మనము చేస్తున్నటువంటి కార్య క్రమాలు ఈ ప్రజలకు అందినట్లయితే ఈ పేదరికము దూరమవుతుంది. ఈ నాడు నిరుద్యోగ సమస్య విపరీతంగా తాండవమాడుతూంది. ఉద్యోగాలు ఇవ్వడంలో ఈ నాడు న్యాయంగా దొరకవలసినవారికి, అర్హత కలిగినటువంటి వారికి దొరకడం లేదు. పేదవారికి, చదువుకొన్నవారికి అర్హత ఉన్నవారికి లభించడంలేదు. ఎవరి కైతే అన్ని అవసరాలు ఉంటాయో, పలుకుబడి ఉంటుందో వారే ఉద్యోగాలలో ప్రవే శిస్తున్నారు. పేదవారికి, అర్హులైనవారికి దొరకడంలేదు. ప్రభుత్వము ఈ నాడు దీనిని కూడ పరిశీలించవలసిన బాధ్యత ఉన్నది. ఎందుకంటే, ఇతరత్రా ఆస్తిపాస్తు లువుంటి ఇతర వృత్తులు ఉండేవారికే ఉద్యోగాలు దొరుకుతున్నాయి గాని, నిజంగా సామాన్యమైన పేదవారికి అవకాశములేకుండా పోతున్నది. ఇది ప్రభుత్వము దృష్టిలో ఉంచుకొని తగువిధంగా చేయవలసిన అవసరం ఉన్నది. ఈ నాడు నిజంగా ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి గాను కొన్ని గ్రామాదులలో రోడ్లు పనులు మొదలగునవి ప్రారంభించడానికి పూనుకొన్నారని తెలిపారు. కాని ఇంతవరకు ఎక్కడ కూడ ఆ కార్యక్రమము సాగడంలేదు. కాబట్టి ఈ కరువు పరిస్థితి ఏర్పడింది. కనుక ఆ పనులు త్వరగా మొదలుపెట్టి పేదవారికి పనులు కల్పించవలెనని కోరుతు న్నాను. ఎలెక్ట్రిసిటి విషయంలో, హరిజన వాడలలో కరెంటు సప్లయి చేస్తున్నామని అంటున్నారు: కాని ఆ పంచాయితీ బోర్డు వారు దానికి సరిపోయినటువంటి బడ్జెటు చూపినప్పుడే కరెంటు ఇస్తునారు. గ్రామ పంచాయితీలలో బడ్జెటు లేని కారణము చేత ఈ హరిజనవాడకు మేము కరెంటు వీధి దీపాలు ఇవ్వలేకపోతున్నామని పంచా యితి బోర్డువారు కూడ చెప్పుతున్నారు. కాబట్టి రెమ్యూనరేటివ్ కాకపోయిన ఈ హరిజనవాడలకు కరెంటు సప్లయి చేయవలసిన బాధ్యత ప్రభుత్వము మీద ఉన్నది. అంతేకాకుండా పేద హరిజనులు కరెంటు మోటార్లు పెట్టుకొన్నట్లయితే వారికి కొంత కంట్రిబ్యూషన్ సబ్సిడీ రూపేణా ఇచ్చి వ్యవసాయానికి సరిపోయేటట్లు కరెంటు సప్లయి చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయాలన్నీ సక్రమంగా అమలు జరిగేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

(The House then adjourned to meet again at Half Past Eight of the Clock on Tuesday, the 3rd August, 1971.

---